# నవయుగ ఆరంభము చాలా దగ్గరలో ఉన్నది

ఈనాడు దృష్టిగోచరమవుతున్న విపత్కర పరిస్థితులు, విజ్ఞులు ఊహించే సంభావనలు-కల్పనలు కావు. వినాశనము జరిగి తీరుతుంది. కానీ సమయముండగానే కాలచక్రము మారి సత్యయుగధర్మాలు మళ్లీ కన్పిస్తాయి. సాధారణ వ్యక్తుల ఇచ్ఛాశక్తి ప్రభావము చాలా పని చేస్తుంది. ప్రజాభిప్రాయము చాలా ప్రభావము చూపించగలదు. విశ్వమును నాశనం చేయుటకు ఈ రోజులలో ఎవరి చేతిలో శక్తి ఉన్నదో వారు కూడా ప్రజాభిప్రాయమునకి లొంగిపోవలసివస్తుంది. ఈ ప్రజాభిప్రాయాన్ని మార్చుటకొరకే 'ప్రజ్ఞా అభియానము' నడుపబడుచున్నది. నిదానంగా ఇది శక్తిని పుంజుకుంటుంది. దీని ప్రభావము సమర్థులైన వ్యక్తులు మరియు వారి కౌశల్యము. రక్షణ, వినాశ ప్రణాళికలకు కాక, నవనిర్మాణముకొరకు ఉపయోగించబడుతుంది. ప్రతిభ ఒక మహత్తరమైన శక్తి. అది ఎటువైపు మళ్ళితే అటువైపు అద్భుతమైన ఫలితాలను సాధించగలుగుతుంది. వర్తమాన సమస్యలు-అవి వాతావరణ కాలుష్యానికి సంబంధించినవైనా, యుద్ధ సామాగ్రులను కూడబెట్టుటైనా, పెరుగుతున్న జనసంఖ్యయైనా లేక దుర్భిక్షములాంటివైనా, ఇతర ఆపదలైనా ఇవన్నీ వేరు వేరు సమస్యలు కావు. అన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి యున్నవి. ఒక సమస్యను నివారించగలిగితే మిగతా సమస్యలకు సమాధానము దొరుకుతుంది.

శక్తులలో రెండే ప్రధానమైనవి. వాటిద్వారానే వినాశకర కార్యములుగాని, లేక శుభప్రదమైన కార్యములు కాని జరుపబడుతవి. (1) శస్త్రబలము - ధనబలము, (2) బుద్ధిబలము - సంఘటనా బలము. చాలా కాలమునుండి శస్త్రబలము - ధనబలాల ఆధారంగా మానవత అగాధానికి నెట్టబడే అనుచిత మార్గంలో ఇప్పటివరకు ప్రయత్నం జరుగుచున్నది. ఇది రాక్షసశక్తి. రాబోయే రోజులలో దైవశక్తి అయిన బుద్ధి-సంఘటన బలములు తమ ప్రభావాన్ని చూపిస్తాయి. దైవసామర్థ్యము ఏమి చేయగలదో ప్రపంచము గుర్తిస్తుంది.

అందరూ కలిసిమెలిసి ఉండుట. ఉన్నది పంచుకొని తినుట. నైతిక జీవన విధానము, న్యాయము పునఃస్థాపన మగుట భవిష్యత్తులో చూడగలుగుతాము. క్రొత్త ప్రణాళికలవల్ల నేటి సమస్యలకు సమాధానము దొరుకుటయే కాక మానవజాతి తన బలముల్ని గుర్తింపగలుగుతుంది.

'ఆత్మవత్ సర్వభూతాని, వసుధైవ కుటుంబకమ్' ఈ రెండు సిద్ధాంతాలను మానవజాతి అంగీకరించిన వెంటనే అవాంఛనీయ పరిస్థితులను ఎదుర్కొని తిరిగి సత్య ప్రతిష్ఠాపనకు ఏమి చేయవలెనో స్ఫురించగలదు. మానవుని సామర్థ్యము అపారము. దేని తలంచి అది నిశ్చయించుకుంటే ఏది అసంభవము కాదు. ఈజిప్టులోని పిరమిడ్స్, గ్రేట్‌వాల్ ఆఫ్ చైనా, తాజ్‌మహల్, సూయజ్, పనామా కాలువలు లాంటివెన్నో మానవ ప్రయత్న ఫలితాలుగా గుర్తింపబడ్డాయి. స్థల, జల, వాయు మండలములలో రవాణా సౌకర్యములు అన్నీ బుద్ధిబలమే కదా!

నూతనయుగ నిర్మాణానికి ప్రతిభావంతులను ప్రజాభిప్రాయము ద్వారా మంచివైపు త్రిప్పగలిగితే మానవునిలో దేవత్వము, పృథ్విమీద స్వర్గావతరణము తప్పనిసరిగా జరిగి తీరుతుంది.

వచ్చే రోజులలో ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే ధర్మము విశ్వమంతా వ్యాపిస్తుంది. జాతి, లింగ, వర్ణ, విశ్వాసం ఆధారంగా మానవవిభజన జరుగదు. ఇది జరుగుటకు ఏమి చేయవలెనో తెలియుటయేగాక ఆలోచనావిధానము చేత పరాక్రమోపేతంగా నిర్వహించబడుతుంది. ఈ శుభసమయము చాలా చాలా దగ్గరలో ఉన్నది. దాని కొరకు మనమందరము ఉత్సాహంతో ఎదురు చూడవచ్చును.

- పండిత శ్రీరామ శర్మ ఆచార్య


Printed & Published by Editor P. Sita Ramudu, SWARNAYUGAMU, Gayatri Building Constructions, Dr. Subhadra Hospital Complex, Near Nataraj Theatre, Bhimavaram, W.G. Dist. Pin - 534 202


# స్వర్ణయుగము



వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 2 జూన్ 1998 సంచిక - 5





"నీవు చేసే ప్రతి పని ఎంత చిన్నది అయినా దానిని పూర్తి బాధ్యత, అభిరుచితో చేస్తే ప్రతీ పనిలోనూ విజయము సాధిస్తావు. అది ధార్మిక క్షేత్రమైనా, రాజనీతి క్షేత్రమైనా, కుటుంబ సమస్యలైనా విజయము సాధించుటకు రాజమార్గము" అని సబర్మతీ ఆశ్రమములో గాంధీ గారు చూపించిన మార్గదర్శనము తమ అన్ని విజయాలకు మూల కారణమని వివరిస్తున్న పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య

**సాఫల్యము కొరకు రహస్య సూత్రాలు** పేజీ : 3




నిత్య జీవితములోని మన కోర్కెలను నెరవేర్చుకోవటంలో చతుర్విధ పురుషార్థాల యొక్క పాత్రను గుర్తించి వాటి యొక్క విస్తృతార్థాన్ని అవగాహన చేసుకోవటం ద్వారా మన చిన్ని చేతనత్వాన్ని అవ్యక్త చేతనత్వంగా మార్చే యోగ ప్రక్రియగా మారుతున్న

**ధర్మార్థ కామ మోక్షాలు** పేజీ : 5



స్వర్ణయుగాన్ని మన కనులతో కాంచాలని ఎంత కోరిక ఉన్నా, అందుకు అవసరమైన కార్యక్రమాల్లో భాగస్వామ్యము వహించాలని ఎంత తపన ఉన్నా మనలో "ప్రేమ" అనే ఒక్క లక్షణం లేకపోతే మనం చేపట్టే ఏ పని అయినా ఆసురీ ప్రభావానికి లోనై ఉంటుందని ఆవేదన వెలుబుచ్చుతున్న మాస్టారు యిస్తున్న ప్రేమ తత్వ అవగాహన, ఆ ప్రేమను సాధించే ధ్యాన విధానం

**ప్రేమ ధ్యానం** పేజీ : 9



మరలా 24 కోట్ల సంవత్సరాల తర్వాత మాత్రమే ప్రకృతిలో ఇప్పుడున్న యుగసంధి కాలము వస్తుందని అనేక మంది మహాత్ములు చెప్పున్నారు. అటువంటి అరుదైన ఈ యుగసంధి కాలము ఇంకా 18 నెలలు మాత్రమే ఉండటం వలన అత్యంత తపనతో ఈ యుగసంధికాలాన్ని గుర్తించే విధానం, ఈ సంధి కాలాన్ని ఉపయోగించుకుని మానవజాతి తను ఎదగగలిగే ఉన్నత స్థాయిల గురించి వివరిస్తున్న మాస్టారు.

**యుగసంధి కాలము** పేజీ : 15

# శ్రీరామకృష్ణ సందేశము

50, వేణుగోపాల నగర్,
గుంటూరు - 522004,
Dt. 3-7-98, 4-27P.M.

. . . . . . . . . . . . . . . ?

ఋషిప్రణాళికా అవతరణ కూటమి అనంతరము మనము ఏర్పరచుకున్నటువంటి తపోక్షేత్రాల శక్తికేంద్ర బిందువులు ఋషి అవతరణ కూటమిలో దిగిన అద్భుత శక్తిధారల మహిమను తెలియ చేస్తున్నాయి.

కాకినాడలో భగవాన్ శ్రీశ్రీశ్రీ వెంకయ్య స్వామి తనకు శక్తి నందించిన 101 మంది గురువుల విశేష అనుగ్రహాన్ని, భైరవకోన, పెంచలకోన, కోటప్పకొండలో స్థాపిస్తే నాటి నుండి దీనిని పొందిన శ్రీ హంస రామ ఆశ్రమము ద్వారా జులై 4వ తారీఖు నుండి మనకి మన కార్యక్రమాల మీద విశేష అభిమానము కలిగిన వ్యక్తులకు, సప్తఋషులైన

భరద్వాజన విశ్వామిత్రాయ కశ్యప జమదగ్నిః

వశిష్ఠ అత్రి గౌతమ ఋషయః

భరద్వాజ, విశ్వామిత్ర, కశ్యప, జమదగ్ని, వశిష్ఠ, అత్రి మరియు గౌతమ ఋషుల అనుగ్రహాన్ని, అజ్ఞానాన్ని, ప్రజ్ఞను విశిష్ట దిశా నిర్దేశక సూత్రాలను, పొందగలరు. దీని కొరకు ఏర్పరచిన సప్తఋషుల ప్రకాశాన్ని జులై 1వ తారీఖున గ్రహించడం జరిగింది. కాని ఈ ఋషి పరంపరా దీక్షను మనమందరము కూడా ఒక అనిదారా వ్రతమును తీసికొనవలసి వుంది. ఎందువల్ల నంటే ఇంతవరకు మీకిచ్చిన దీక్షలలో నేను వ్యక్తిగతంగా మీరు ఆ నియమాలను పాటించారో లేదో పట్టించుకొనలేదు. ఎందువల్ల నంటే మనమధ్య గురుశిష్య సంబంధములేదు. కేవలము అనంతవిశ్వంలో ప్రవహిస్తున్న ప్రచండ శక్తిధారలను ఒకానొక దిశకు మళ్ళించి భౌతికంగా మీకు అర్థమయ్యే భాషలో ఆ వ్యక్తుల గురించి మీకు గత 18 నెలలుగా వివరిస్తూ వచ్చాను. భగీరథుడు భూమిపైకి గంగను దించాడు. కొంత మంది ఋషులు ఆ గంగానది ఒడ్డున తమ సాధనల యొక్క సత్ఫలితాలను పొందగలిగారు. అలాగే ఈనాటి వరకు పరమపూజ్య గురుసత్తా, నా ద్వారా అందించిన అద్భుత విజ్ఞానాన్ని ఎంత మంది స్వీకరించారో, ఎంతమంది అర్థం చేసుకున్నారో, ఎంత మంది అర్థం చేసుకున్నా ఆచరించలేకపోతున్నారో, ఆచరించక పోయినా మేము ఆ సాంప్రదాయానికి చెందిన వారమే అని ఎంత మంది అనవసరంగా ముద్ర వేసుకొని ఇంకా స్పష్టముగా రూపుదాల్చని ఆ సప్తఋషుల ప్రణాళికను, జ్ఞాన విజ్ఞానాన్ని అవిలోనే సర్వ నాశనం చేస్తున్నారో నాకు తెలియదు. తెలియాల్సిన అవసరం కూడా లేదు. గురుసత్తా ఆదేశం మేరకు ఇదివరకు మీకు అందచేసిన దీక్షలు ఒకవైపు, జులై 4వ తారీఖు నుంచి భూమి యొక్క వాతావరణంలోకి పరిపూర్ణముగా దిగివచ్చిన సప్తఋషుల ప్రచండ ప్రజ్ఞ యొక్క తీవ్ర స్పందన ఒక వైపు. సూర్యుని యొక్క ప్రఖర తీవ్రతగా ఆ సప్తఋషుల యొక్క అనుగ్రహ వేడిమి మనకందరికీ ఇప్పుడే రుచి తెలిసింది కదా!

ఇది వరకు లాగే ఈ దీక్షను కూడ మీకందరికీ అందచేస్తానని మొదట అనిపించినా, మన నిరంతర పరిణామము వాంఛతో ఆ స్థాయి వ్యక్తులు లేకపోయినా అక్షర రూపములో ఆ దీక్ష వివరాలను పొందుపరుస్తానంటే ఒక్క ఋషి ఒప్పుకోలేదు. దాని ప్రత్యమ్నాయంగా గురు-శిష్య సంబంధానికి మూలాధారమైనటువంటి, దీక్ష తీసుకున్న తరువాత జన్మ జన్మాంతరాలకు నిలబెట్టుకునేటటువంటి విచిత్ర గురుశిష్య సంబంధాన్ని మీకు నిరంతర గురు సాన్నిధ్య అనుభూతి కలిగేటట్లుగా అందించాను. దీనిని సక్రమముగా తెలుసుకొని ఆచరణలోకి పెడితే ఆ ఋషులు మీ ప్రజ్ఞలో కూడా అవతరిస్తారు. అనిర్వచనీయమైన భౌతిక బంధాలకు, ప్రాముఖ్యత నివ్వకూడని విషయాలకు ప్రాముఖ్యత నిస్తూ, వివేకము-వైరాగ్యము. అను రెండు భుజాలూ కలిగిన ఋషుల వద్దకు మీరు వెళ్ళలేరు. నేను నిరంతరము చెప్పేది ఒకటే. మీ ఆచరణ మీ నమ్మకాన్ని తెలుపుతుంది. లహరి మహాశయులాంటి వ్యక్తి గురు అనుగ్రహాన్ని దుర్వినియోగము చేసుకొని 'నీవు ఎప్పుడు పిలిస్తే అప్పుడు కనిపిస్తాను' అనే అనుగ్రహాన్ని పోగొట్టుకొని "నీకు నేను అవసరమయినప్పుడు మాత్రమే కనిపిస్తాను" అన్న నియంత్రిత అనుగ్రహంగా మారింది. ఆ వాక్కులు మళ్ళీ తిరిగి చదువుకోండి. రహస్యమంతా ఆ వాక్కులోనే ఉంది. " మీకు నిజంగా ఆయన అవసరము ఉందా?" ఈ ప్రశ్నను నెమరేసుకొని నిరంతరము ఆ గురువుల సాన్నిధ్యము కొరకు పరితపించగలిగితే సూర్యకిరణముల ద్వారా ప్రత్యక్షమవుతున్న ఆ సప్తఋషుల గురుసత్తా అనుగ్రహ కిరణాలు మీకు ఎందుకు కనిపించవు?

రానున్న అవకాశాన్ని వదులుకోకుండ మీ పిచ్చి, పిచ్చి కోరికలను బాధ్యతలుగా ఊహించుకుంటూ ఆ ఋషుల అనుగ్రహాన్ని పోగొట్టుకొనరు అని ఆశిస్తున్నాను. అంతే గాక గురు-శిష్య సంబంధములో దీపకుడి వలె స్వయంగా ఆ దేవతలే దిగివచ్చి వరం కోరుకోమన్నా గురువు ఏ వరం కోరుకోమంటే ఆ వరం కోరుకుంటాను అనే సమర్థతను తెచ్చుకోండి. భౌతిక జగత్తులోని ప్రతి కష్ట, నిష్ఠూరాన్ని గురుసత్తా అనుగ్రహమే అని నోటితో మాత్రమే చెప్పకుండా ఆనందభాష్పములతో ఆ బాధను భరిస్తూ నిరంతరమూ ఆ గురుసత్తా వైపు మీ దృష్టి పెట్టుకొనే ప్రయత్నము చేస్తూ అతి త్వరలో మీ జీవితములోని ప్రతి క్షణము గురుసత్తా అనుభూతితో నిండాలని ఆశిస్తూ-

మీ శ్రీరామకృష్ణ

కెనరా టవర్స్,
విజయవాడ,
1-6-1998.

ఆత్మీయ యుగసైనికులారా,

ఋషి ప్రణాళిక అవతరణ కూటమి తర్వాత వచ్చినటువంటి మార్పులను గమనించి అర్థంచేసుకోగలిగితే నూతన యుగావతరణ యొక్క ఉషోదయము స్పష్టముగా కనిపిస్తోంది. ఈ ఉషోదయపు వేళలో ఒక్క నిమిషము ఆగి మన లక్ష్యము గురించి చాలా స్పష్టమైన అవగాహనను ఏర్పర్చుకొనకపోతే కల చూస్తూ కలలోనే నిద్ర మేల్కొన్న వ్యక్తివలె మనమందరము ఘోరమైన నిద్రాస్థితిలో ఉంటూ మెలుకువగా ఉన్నాము అనే అపోహకి గురి అవుతాము.

ఉషోదయం యొక్క మొట్టమొదటి లక్ష్యము ప్రేమ. అది లేకపోతే మనము ఏమి చేసినా ఖచ్చితముగా అది అసురీ శక్తి యొక్క ప్రభావానికి లోనై ఉంటుంది. 'God is Love' నినాదాలు వినటానికి బాగానే ఉంటాయి. కాని ఆచరణలోకి వచ్చేసరికి అందరము ఈ విషయములో అనుత్తీర్ణులమే. అందువల్ల ఒక వారము రోజులపాటు మీరు చేస్తున్న కార్యక్రమాలన్నిటిని ఆపి ప్రేమ మీద ధ్యానము చేయండి. నారద భక్తి సూత్రాలు అధ్యయనం చేసి నోట్స్ తయారు చేసుకోండి. అప్పటికీ మీలో ప్రేమతత్త్వము రాకపోతే 24 గంటలు ప్రపంచమంతటిని ప్రేమిస్తున్నట్లు నటించండి. ఈ నటన కూడా చేతకాకపోతే నా జోలికి రావద్దు. ఇప్పటికే అన్నిరకాలుగా విసుగెత్తిపోయిన నేను ప్రేమ రాహిత్యాన్ని భరించలేను.

ఉషోదయము యొక్క రెండవ లక్షణము అందరితోను కలిసి మెలిసి సేవా కార్యక్రమాలలో శరీరము అలసి-సొలసి పడిపోయేటంతవరకు పని చేయుట. దీనికి ఉదాహరణలు హనుమంతుడు, అర్జునుడు, ఉడుత- జటాయువు. ఆ స్థాయిలో పని చేయలేకపోతే మీరు నాతో కలిసి ఇక ముందుకు రాకండి. 'మేము రామకృష్ణ చెప్పినట్లు చేస్తాము'అని ప్రగల్భాలు పలికే ఉత్తర కుమారులకు ఒక నమస్కారము. దయచేసి నన్ను వదిలి వేయండి. ఆ స్థాయిలో పని చేయలేకపోతే నేనే స్పష్టముగా మీకు చెప్పవలసి ఉంటుంది.

ఉషోదయపు మూడవ లక్షణము బాధ్యత. అన్ని రంగాలలో పరిపూర్ణముగా నెరవేర్చుట. ఇతరులచేత అవి నెరవేర్చేటట్లు చూచుట.

పై విషయాల గురించి 18 సంవత్సరాలుగా చెప్పి చెప్పి విసుగెత్తింది. అందువల్ల ఇన్ని ట్రస్టులను ఏర్పర్చి నిర్మాణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన తరువాత నేనింక ఏ విషయాన్నీ మీకు చెప్పదల్చుకోలేదు. మీరు కార్యక్రమాలు ఏర్పర్చుకొని నాకు తగిన పనిని అప్పచెప్తే, అది నా లౌకిక బాధ్యతలకు అడ్డుతగలకపోతే మీ ఆజ్ఞలను తప్పనిసరిగా శిరసావహిస్తాను. ప్రణాళికలువేసి వాటికి స్పష్టమైన రూపకల్పన చేసే బాధ్యత మీది. నన్ను ఒక పనిముట్టుగా మాత్రమే వాడుకోండి. ఈ రోజు నుంచి నా అంతట నేను ఏ ప్రణాళికా ఇవ్వదల్చుకోలేదు. కాని మీరు ఎంత పెద్ద ప్రణాళిక వేసినా నాకు అభ్యంతరం లేదు. నాకు చేతనైనంత మీరు నిర్దేశించిన పనిని మాత్రమే మీ కార్యక్రమములలోనే ఒక సేవకుడిగా పనిచేస్తాను. ఈ మార్పుని గమనించుకొని మీరందరు 'ఎవరి మర్గానికి వారే సేనాధిపతులుగా' స్వయముగా బాధ్యతలను స్వీకరించి ఉషోదయము వెలుగుని చూడగలుగుతున్నారని నిరూపించుకుంటారు అని ఆశిస్తున్నాను. ఒకవేళ మీరు ప్రణాళికలు వేయలేమూ అనుకొంటే ఇంక మీకు ఎంత చెప్పినా అది వంటబట్టదు.

మీ నిర్దేశాలకూ, మీరు మాకు అప్పచెప్పబోయే పనుల కొరకూ నిరీక్షిస్తూ.............

మీ శ్రీరామకృష్ణ



# సాఫల్యము కొరకు రహస్య సూత్రాలు

అవి స్వాతంత్ర్యసంగ్రామపు తొలి రోజులు. అప్పటికింకా గురుదేవుల దర్శన భాగ్యము కలుగలేదు. గ్రామములో ఒక కాంగ్రెస్ కార్యకర్తగా ఉంటూ ఉండేవాడిని. గ్రామములోని వారందరూ గాంధీజిని అలౌకిక శక్తులు గలవానిగా పూజిస్తూ ఉండేవారు. ఆంగ్లేయులు గాంధీజిని జైలులో పెట్టినప్పుడు ఆయన తన శక్తిలో జైలు నుండి బైటకు వచ్చేవారు అని అందరూ చెప్పుకొనే వారు. మేమందరము ఆయనను భారతదేశమునకు స్వాతంత్ర్యము ఇప్పించుటకు అవతరించిన దేవదూతగా భావించేవారము.

గాంధీగారివద్ద యోగాభ్యాసము నేర్చుకునే కోరిక నాకు కలిగినది. సబర్మతి ఆశ్రమానికి ఉత్తరము వ్రాసి కొన్ని నెలలు ఉండే అనుమతిని పొందాను. వెంటనే అచ్చటకు చేరుకున్నాను. రెండవ రోజు నుండే నాకు పని అప్పగించారు. అది పాయిఖానాలను (Latrins) కడుగుట, ఆశ్రమపు ముంగిలిని శుభ్రముగా నుంచుట. ఆశ్రమ వాసులకు మొదట ఉపయబడే నియమము చెత్తా చెదారము తీసివేసి తను ఉన్న స్థలాన్ని స్వచ్ఛంగా ఉంచుకొనుట. లెట్రిన్స్‌ను నేను చాల జాగ్రత్తగా కడిగాను. కానీ నిరీక్షకునకు పని నచ్చలేదు. తప్పులను చూపించి నాచేత మరల మరల కడిగించారు. శరీరాన్ని ఎంత శుభ్రముగా ఉంచుకుంటామో అంత శుభ్రముగా పాకీ దొడ్డిని కూడా ఉంచాలి అన్నారు. అప్పటినుండి నిరీక్షకుని తృప్తి మేరకు నేను పని చేశాను. దీనితో పాటు ప్రత్తి వడుకుట కూడా నా దినచర్యలో ఒక భాగముగా ఉండేది.

ఒక రోజు కట్టెలు కొట్టే పని ఇయ్యబడినది. చేశాను. నిరీక్షకుడు వచ్చి కట్టెలు బాగానే కొట్టావు కానీ అక్కడ పడి ఉండే చిన్న చిన్న చిరుకులు ఎవరికైనా గుచ్చుకోవచ్చును. వాటిని జాగ్రత్తగా ఏరి వంట ఇంట్లోకి తీసుకొని వెళ్ళు. ఇంధనమునకు పనికి వస్తాయి అన్నారు. అలానే చేశాను. ఇదే పనిని చాలా రోజులు నాచేత చేయించారు.

ఒక రోజు వేపచెట్టు నుంచి పళ్ళు తోముకొనుటకు వేపపుల్ల తుంచి దంతధావనము చేసుకుంటువుండగా ఆ రోజు పరీక్షకురాలైన మీరాబహన్ చూచి 'అనవసరముగా అంత పెద్ద పుల్లను ఎందుకు విరిచావు, ఒకవేళ విరిస్తే ఒక ముక్క ఇతరులకు ఇవ్వవచ్చును కదా!'' అన్నది. అంతేకాక ''ఉమ్మిని ఎక్కడ పడితే అక్కడకాక, కాలువలోనే ఉమ్మాలి'' అన్నది. ''పుల్లనుండి తుంచిన ఆకులను చెత్తకుండీలో వేయడం, దంతధావనము అనంతరము పుల్ల కూడా జాగ్రత్తగా కసువు డబ్బాలో వేయడం మరువకూడదు, నీళ్ళను ఎక్కువ ఖర్చు పెట్టకూడదు'' అని అన్నది. పై సూచన అన్నింటినీ నేను తు.చ. తప్పకుండా పాటించాను.

ప్రతి రోజు డైరీ వ్రాసేవాడిని, అవి గాంధీగారు చూసేవారు. ఈ విధంగా మూడు నెలలు గడిచినాయి. ఇచ్చటకు యోగము ద్వారా చమత్కారములు నేర్చుకొనుటకు వచ్చాను. వేరొక గాంధీ అవాలనివస్తే దానికి అవసరమయ్యే సాధన నేర్చుకునే వీలు దొరకలేదు. తిరిగి వెళ్ళి పోయే రోజు దగ్గరపడుతున్న కొద్దీ నా ఆతురత పెరిగినది. ఒక రోజు ధైర్యము చేసి గాంధీజీ సెక్రటరీ అయిన మహదేవ్‌భాయి దేశాయి ఆఫీసుకు వెళ్ళి నేను ఆశ్రమమునకు వచ్చిన కారణాన్ని వివరించాను. ఆయన విని నవ్వి ఇలా అన్నారు. ''నేను యోగ సిద్ధుడిని కాను. గాంధీగారు కావచ్చును. నీవు రేపు ఉదయం ఆయన ప్రాతః భ్రమణమునకు వెళ్ళే సమయంలో ఆయనతో కలిసి వెళ్ళి యోగి అయ్యే మార్గాన్ని తెలుసుకో!' ' అని అన్నారు. నేను సరే అన్నాను.

గాంధీగారితో ప్రాతఃభ్రమణానికి వెళ్ళే వారి సందేహాలు తీరేవి, గాంధీగారి షికారు పూర్తి అయ్యేది. ప్రొద్దున 5 గంటలకు నేను ఆయన తలుపు వద్ద నిలుచున్నాను. గాంధీగారు ఇవతలకు రాగానే ఆయనను అనుసరించాను. మహాదేవభాయి గాంధీగారికి నాగురించి చెప్పారు. ''నీవు గాంధీ అయ్యే యోగవిద్య నేర్చుకొనుటకు వచ్చావా?'' అని అడిగారు. నేను నా మూడు నెలల కార్యక్రమ వివరణను ఆయనకు వివరించి చెప్పాను. ''ఇదే గాంధీ అగుటకు కావలసిన యోగసాధన'' అని అన్నారు ఆయన.

నాకు అర్థము కాలేదు. అందువల్ల ఆయన ఒక సంఘటన తెలిపినారు. అది అత్యంత ప్రతిభా సంపన్నుడు, శాస్త్రవేత్త అయిన ''డామస్ డేవి'' జీవితములో జరిగింది. చిన్నతనములో ఆయన చాలా పేదతనములో ఉన్నారు. ఆయనకు శాస్త్రవేత్త అవ్వాలనే కోరిక ప్రబలంగా ఉండేది. కానీ విశ్వవిద్యాలయంలో చేరి చదువుకొనటానికి తగిన ఆర్థిక స్తోమత లేదు. అప్పుడు డేవీ తన తల్లితో తనని ఒక శాస్త్రజ్ఞునివద్దకు తీసుకొని వెళ్ళి వదిలేస్తే వారి ఇంటిపని చేసిపెట్ట

వారి వద్ద శాస్త్రాభ్యాసము చేస్తాను, అన్నాడు. అతని తల్లి అనేకుల వద్దకు తీసుకొని వెళ్ళినది. అందరూ మాకొద్దు అంటే మాకొద్దు అని అన్నారు. ఒక శాస్త్రజ్ఞుడు 'మీ అబ్బాయిని రేపు తీసుకొనిరా పనికివస్తే నేను తప్పనిసరిగా శాస్త్రజ్ఞుడిగా చేస్తాను అన్నాడు''. దేవిని తీసుకొని రెండవ రోజు ఆయన వద్దకు వెళ్ళినది. ఆ శాస్త్రజ్ఞుడు దేవీకి చీపురుకట్ట నిచ్చి శుభ్రపరచు అని అన్నాడు. దేవీ యెంత శుభ్రముగా తుడిచాడంటే ఎక్కడా, ఏమూలా, ఏవస్తువుమీద ఒక్క ధూళికణం కూడా లేదు. ఇల్లు అంతా అద్దమువలె తళతళలాడుతోంది. శాస్త్రజ్ఞుడు దేవీ తుడిచే విధానము, పనిలో శ్రద్ధ, తన్మయత్వము, వస్తువులను ఒక వ్యవస్థలో ఉంచే గుణము ఉన్నదని అర్థము చేసుకున్నాడు. అందువల్ల ఇతనికి నేర్పిన విద్య పూర్తిగా నేర్చుకొనుగలడని నిర్ధారించుకున్నాడు. దేవి ఇంటిపని చేస్తూ అతని వద్ద చదువుకున్నాడు. చివరకు ప్రఖ్యాత శాస్త్రవేత్తగా పేరొందినాడు.

గాంధీగారు పై సంఘటనను తెలుపుతూ ఇలా అన్నారు. 'ఇప్పుడు నీచే చేయించబడిన ప్రతీ పని నీలో ఇష్టతను, బాధ్యతను పెంపొందించును. నాలో ఉన్న యోగశక్తి ఇదే! అదే, నిన్ను ఇక్కడకు తీసుకొనివచ్చినది. నా కార్య సాఫల్యము యొక్క రహస్యము ఇదే! నీవు చేసే ప్రతి పని ఎంత చిన్నది అయినా దానిని పూర్తి బాధ్యత, అభిరుచితో చేస్తే ప్రతీ పనిలోనూ విజయము సాధిస్తావు. అది ధార్మిక క్షేత్రమైనా, రాజనీతి క్షేత్రమైనా, కుటుంబ సమస్యలైనా విజయము సాధించుటకు రాజమార్గము''.


నిజమైన యోగసాధనకు విజయసాధనకు మార్గము ఈ విధంగా నాకు లభ్యమైనది. మనిషి ఎల్లప్పుడూ ఆదర్శమును లక్ష్యముగా పెట్టుకొని నిష్ఠతో పని చేసుకుంటూ పోవాలి. ప్రతి పనినీ బాధ్యతతో ఇష్టంతో చెయ్యాలి. మూడు నెలలు సబర్మతీ ఆశ్రమంలో ఉండి ప్రతీ చిన్న పనిని బాధ్యతతో, క్రమము తప్పకుండా చక్కగా ఇష్టత కలిగిచేయుట నేర్చుకున్నాను. నిరీక్షకులు తప్పులు సరిదిద్దేవారు.

నేను చమత్కారములు చూపించే యోగినవ్వాలనే బాల్యచాపల్యమును వదిలేశాను. మూడు నెలల సమయము అయిన తరువాత అందరి వద్ద వీడ్కోలు తీసుకొని ఇంటికి తిరిగి వచ్చాను. గాంధీజీ చెప్పిన విషయములను నా హృదయములో పదిలంగా ఉంచుకున్నాను. ఇదే నా అన్ని విజయములకు మూలకారణము.


మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సందేశాలను ప్రపంచానికి అందిస్తున్న ఈ క్రింది మాస పత్రికలకు చందాదారులుగా చేరి, మీ బంధుమిత్రులను కూడా చందాదారులుగా చేర్పించి స్వర్ణయుగ ఆగమన ప్రయత్నాలకు భాగస్వాములు కండి.

**Cosmic Vision**

(English Monthly)



Subcribe now to Cosmic Vision. Understand the Divine plan. Become a Co-worker along with Mastersand Angles. Understand the laws of nature.

**Annual Subscription: Rs.120/-**

By Cheque / D.D. to
**Mr. Srikara Murthy,**
Smarthugami Publications (Pvt) Ltd.,
Geetha Nivas, Behind : Hindu College,
**GUNTUR .** Ph : 225822

**యుగసంధి ప్రబోధం**

(తెలుగు మాసపత్రిక)



ఈ యుగసంధి సమయంలో అమలు జరుగవలసిన దైవీ ప్రణాళికలు, జరుగుతున్న కార్యక్రమాలు అర్థము చేసుకొనుటకు, వీటిలో భాగస్వామ్యము వహించుటకు యుగసంధి ప్రబోధం పత్రికకు చందాదారులుగా చేరండి.

సంవత్సర చందా : రు.36/-
జీవితచందా : 450/-

మనియార్డరు ద్వారా :
**I. విజయభాస్కర రెడ్డి,**
ఎడిటర్, యుగసంధి ప్రబోధం,
**అడ్డరోడ్**, సంతమాగులూరు P.O.& M.
ప్రకాశం జిల్లా 523 302




# చేతనత్వాన్ని మార్చే యోగప్రక్రియగా

## (చతుర్విధ పురుషార్థాలు)

# ధర్మార్థ కామ మోక్షాలు

### అవ్యక్త చేతనత్వస్థితిని అందించే యోగప్రక్రియ

మనలో ఉన్నటువంటి చిన్న చేతనత్వము 'అవ్యక్త చేతనత్వము'' అని వ్యవహరించే చేతనత్వాన్ని పొందాలంటే మనము కొంత క్రియ జరపాలి. 'వ్యవహరించే' అనే పదాన్ని కావాలనే 'అవ్యక్త చేతనత్వానికి'' వాడాన్నేను. అవ్యక్తము అనే పదానికి 'మనం ఇచ్చుకునే అర్థం యిక్కడ సరిపోదు. ప్రస్తుతానికి అవ్యక్తము అనే అనుకుందాం. మన చిన్న చేతనత్వము ఆ అవ్యక్త చేతనత్వస్థితిని పొందటానికి మనం యోగప్రక్రియ జరుపుకోవాలి. ఆ యోగప్రక్రియే ఈ చతుర్విధ పురుషార్థాలు. ధర్మ, అర్థ, కామ, మోక్షాలు.

### ధర్మము - శాశ్వత, సనాతన, నిత్యనూతన లక్షణం

ఈ నాలుగింటిలో మనకు మొట్టమొదట ధర్మం గురించి తెలియాలి. మనుష్యులమైన మనం యోగసాధన మొదలెడుతున్నాం. మరి మన ధర్మమేమిటి? మనమున్నటువంటి ధర్మం ఏమిటి అంటే హిందూ, ముస్లిం, క్రిస్టియన్, సిక్ అంటూ రకరకాలుగా చెప్తాం. రెలిజియన్, మతం గురించి మాట్లాడటం. కాని నిజానికి ధారణ చేసేది ధర్మం. ఉప్పు ఉప్పగా ఉంటుంది. అది దాని యొక్క ధర్మము. పంచదార తియ్యగా ఉంటుంది. అది దానియొక్క ధర్మము. మనం అపోలో ఎక్కేసి చంద్రమండలంలోకి వెళ్ళిపోయాం అనుకుందాం. అక్కడకి ఉప్పు, పంచదార రెండూ తీసుకెళ్ళాం అనుకుందాం. అక్కడ కూడ వాటి ధర్మాలు వాటి ధర్మాలుగానే ఉంటాయి. ధర్మాలు మారిపోవు. అంటే, **ధర్మం అంటే ఏమిటి? శాశ్వతంగా ఉండేది, సనాతనంగా ఉండేది, నిత్యనూతనంగా ఉండేది.** అయిదువేల సంవత్సరాల క్రిందట మీరు ఉప్పు రుచి చూసినా, అయిదు వేల సంవత్సరాల తర్వాత మీరు ఉప్పు రుచి చూసినా ఆ రుచి ఎప్పుడు ఒకేలా ఉంటుంది. ఎప్పుడూ కూడా దానికి అదే ధర్మం ఉంటుంది. ధర్మం మారితే పదార్థం మారుతుంది. ఆ విషయం మారుతుంది. ఆ అవగాహన మారుతుంది. ఇది ధర్మము. దేనికి ఈ ధర్మాన్ని ఉపయోగిస్తున్నామో గుర్తుంచుకోండి.

### మానవుల శాశ్వత లక్షణాలు - సత్య, ధర్మ, శాంతి, ప్రేమలు.

యోగసాధన మొదలుపెట్టే మనము శాశ్వతంగా సనాతనంగా మనలో ఉన్నటువంటి ఆ మానవీయ లక్షణాలను మనం పట్టుకోగలిగినప్పుడు మాత్రమే వాటిని మనం ఉపయోగించుకోగలం. మనలో ఉన్నటువంటి ఆ లక్షణాలు ఏమిటి? అరిషడ్వర్గము (కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములు) అని మనం శాశ్వతంగా చెప్పుకుంటూ ఉంటామే అవి మనలో శాశ్వతంగా ఉండేటటువంటి లక్షణాలు కావు. మీకు కోపం వస్తే, ఎంతసేపు మీరు కోపంగా వుండగలరు? అది అసహజమైన స్థితి. మీ సహజ ధర్మం ఏంటి అంటే శాంతంగా ఉండటమే. గుప్పెడు మూసుకుని ఉంచాలంటే కష్టంకాని, గుప్పెడు తెరచి ఉంచుకోవాలంటే మీరు ప్రయత్నం ఏం చేయాలి? మీరు ఏ ప్రయత్నము చేయక్కర్లేదు. **సత్య, ధర్మ, శాంతి, ప్రేమ - ఈ నాలుగు లక్షణాలు మన ఫండమెంటల్ లక్షణాలు అని చెప్తున్నారు.** మీరు మరీ చాలా అన్యాయంగా చెప్పేస్తున్నారు. ఆ లక్షణాలు ఎక్కడ కనిపిస్తున్నాయి మాష్టారు? ఉప్పు తన ఉప్పదనం కోల్పోదు, పంచదార తన తీపిదనం కోల్పోదు అని చెప్తూ ధర్మమంటే మనిషికేమని చెప్తున్నాం. నాలుగు ఫండమెంటల్ ధర్మాలు ఉన్నాయని చెప్తున్నాం. సత్యాన్ని ఇష్టపడతాడు, శాంతి[illegible]పడతాడు, ప్రేమను ఇష్టపడతాడు అని చెప్తున్నారు మీరు. ఎక్కడున్నాయి? అసలు మనిషిలో అవే కదా లేవు. అవంతా లేకుండా ఈ ధర్మం ఎక్కడుండి అనేటటువంటి క్వశ్చన్ వేస్తాం మనం. ఆ ప్రశ్న ఎలా సాల్వ్ చెయ్యాలో తర్వాత ఆలోచిద్దాం.

### అర్థము

ధర్మం తెలిశాక అర్థం తెలియాలి. అర్థము అనేదానికి రెండు రకాల మీనింగ్స్ మనం ఇచ్చుకోవచ్చు. అర్థము

అంటే శక్తి, డబ్బు. అదొరకమయినటువంటి శక్తి, ఏదైనా పని చేయ్యాలి అంటే అర్థబలం ఉండాలి అంటాం. ఇప్పుడు మనం యోగసాధన చెయ్యాలి. ఆ యోగసాధన చేయటానికి కావలసినటువంటి శక్తి మనం సమకుర్చుకోకుండా యోగసాధనలోకి అడుగుపెట్టడమే మనం చేస్తున్నటువంటి చాలా పెద్ద తప్పు అని యోగశాస్త్రాలు చెప్తున్నాయి. మనం అర్థం చేసుకోవట్లేదు. ఏ పని చేస్తున్నామో, ఎందుకు చేస్తున్నామో, ఎలా చేస్తున్నామో అనేది తెలుసుకోకుండా ఏక్షణాన అయితే మనం దాన్ని మొదలెడతామో ఆ పని అర్థరహితం అయిపోతుంది. ఉదాహరణకి ఒక నాలుగైదు అక్షరాలు ఉన్నాయనుకొందాం. ఆ నాలుగైదు అక్షరాల అర్థము, సౌండ్ పొటెన్సీ మీకు తెలియకుండా మీరు వాటని కంబైన్ చేసేయదల్చుకుంటే ఏమవుతుంది? బై ఛాన్స్ యాక్సిడెంటల్‌గా అర్థమొస్తే రావచ్చు లేకపోతే సాధారణంగా ఏం జరుగుతుంది? అనర్థం జరుగుతుంది. అలాగే యోగశాస్త్రంలో ఉండేటటువంటి అనేక సంకేతాలకి మనకు కావలసినటువంటి అర్థము తెలియక అదే సంకేతాలను వాళ్ళు ఉపయోగించుకున్నట్లే మనము కూడా ఉపయోగించుకుంటున్నాము అనే భ్రమలో ఉండటం వలన అసలు ఫలితాలు రావు. ఫలితాలు రాకపోతే రెండు రిజల్ట్సు చెప్తాం మనం. ఒకటి నా పూర్వజన్మ కర్మ అలా ఉంది ఏం చేస్తాం, ఇంకా టైము రాలేదు అంటాం. రెండోది ఏంటి, ఫలితాలు రాలేదు కదా అని అసలు ఆ సిస్టమే తప్పు అంటాం. **అందేత ధర్మముతో పాటు ఏ మానవ శరీరాన్ని ఉపయోగించుకుని ఆ అవ్యక్త చేతనత్వస్థితికి వెళ్ళాలనుకుంటున్నామో, ఆ మానవశరీరము యొక్క అర్థము మనం తెలుసుకోవాలి. అర్థము అంటే ఈ మానవశరీరము మనకు ఎందుకు ఏర్పడింది అనేది తెలుసుకోవాలి.**

## అమూల్యమైన మానవ శరీరాన్ని దేనికి ఉపయోగిస్తున్నాం?

ఒక అయిదు ఆరేళ్ళ క్రిందట యు.జి.సి. నుంచి మా కాలేజీకి ఒక లెటర్ వచ్చింది. సైన్సు స్టూడెంట్స్‌లో వైజ్ఞానికత మీద రుచి కలగజేయటానికి కావలసినటువంటి ప్రయత్నాలు చేయటానికి యు.జి..సి. అనుగ్రహించి 50 వేల రూపాయలు ఇస్తుందని ఆ లెటర్ సారాంశం. సరే తీసుకుంటాం సార్ అన్నాం. తీసుకున్నాం. వాళ్ళు డబ్బు పంపించగానే ఏదో రెండు మూడు ఆపరేటస్, 28 వేల రూపాయల ఆపరేటస్ ఒకటి, 20 వేల రూపాయల ఆపరేటస్ ఒకటి కొన్నాం. మూడు నాలుగు నెలలు అయిపోయింది. యు.జి.సి. నుంచి 'ఏమయ్యా! నువ్వు 48 వేల రూపాయలు పెట్టి సామాన్లు కొన్నావు కదా, వాటిని ఏం చేస్తున్నావు" అని ఒక లెటర్ వచ్చింది. ప్రిన్సిపాల్ గారు "ఏమయ్యా! 50 వేల రూపాయలు నీవు తీసుకున్నావు, సామాన్లు కొన్నాను అన్నావు, నీవు సామాన్లు కొన్నట్టు రశీదులున్నాయి. కాని వాటిని ఏం చేశావు" అని నాదగ్గరికి పంపించారు. అంటే చిన్న 50 వేల రూపాయల సామాన్లు, చిన్న అంటే 50 వేల రూపాయల మొత్తం పెద్దదే అనుకోండి. కాని మానవశరీరంతో పోల్చి చూస్తే 50 వేల రూపాయలకు పెద్ద విలువ ఏం లేదు. 50 వేల రూపాయల సామాన్లు కొంటే మీరు ఎలా ఖర్చు పెట్టారు, ఏ అర్థానికి ఖర్చుపెట్టారు అని ఇన్ని రకాల క్వశ్చన్స్ అండ్ ఆన్సర్స్ ఇచ్చుకోవాలి. కాని ఈ మానవశరీరము మనం పొంది దేనికి ఖర్చు పెడుతున్నామో అసలు మనకు తెలీదు. ఈ మానవశరీరం మనకెందుకు లభించిందో తెలీదు.

## కెమికల్‌గా మానవశరీరం విలువ 90 పైసలే

మానవ శరీరం యొక్క గొప్పతనాన్ని కనక చూస్తే రెండు రకాలైన విరుద్ధ అర్థాలు వస్తాయి. పంకజము, పద్మము అనే అర్థాల గురించి చెప్పుకుంటూ ఉంటాం కదా! అలాగే ఇక్కడ కూడ ఈ మానవశరీరంలో కూడ చాలా గందరగోళాలు వస్తాయి. ఒక గందరగోళం ఏంటీ అంటే కెమికల్‌గా, ఒక రసాయనిక పదార్థాల కలయికతో ఏర్పడినటువంటి మానవుడు మాత్రమే అని కనక మనం చూస్తే, సైంటిస్టులు యిచ్చిన అంచనా ఏమిటంటే మానవశరీరం యొక్క విలువ 90 నయాపైసలు మాత్రమే. ఇంత గాబరా పడిపోతున్నాం కదా మనం, మన శరీరం యొక్క విలువ అది. రసాయనికంగా శరీరంలో ఉన్నటువంటి కాన్‌స్టిట్యూయన్ట్స్ యొక్క విలువను మనం జాగ్రత్తగా అర్థం చేసుకుని ఇంత ఐరన్ ఉంది, ఇంత జింక్ ఉంది, ఇంత కోబాల్ట్ ఉంది, ఇంత ఏదో ఉంది అని కెమికల్ మూలపదార్థాలను కనక మనం విశ్లేషణ చేసుకుంటే దానియొక్క మొత్తం విలువ 90 పైసలు కంటే ఎక్కువ ఇవ్వరట. కరెక్టే అది.

## మూత్ర పిండాల విలువ

కాని మనిషిగా మనం తీసుకున్నాం అనుకోండి. శరీరంలో కిడ్నీస్ ఉన్నాయి. మన ఒంట్లో ఎన్ని రకాల



మాలిన్యాలు ఉన్నా వాటిని ఫిల్టర్ చేసేస్తుంది. కిడ్నీ ఫెయిల్ అయినప్పుడు డయాలసిస్ మెషీన్ ఉంది. ఒక గంట ఆ మెషీన్‌ని ఆపరేట్ చేయటానికి 50 వేల రూపాయలు ఖర్చవుతుంది దానిని ఆపరేట్ చేయటానికి. డయాలసిస్ మెషీన్ అంటే కిడ్నీ చేసే పని అది చేసేస్తుంది. అంతే. ఒక గంట సేపు అది పని చేస్తే 50 వేల రూపాయలు ఖర్చుపెట్టాలి. ఆ డయాలసిస్ మెషీన్‌ని మీరు తయారు చేసుకోవాలి అనుకోండి, కొన్ని లక్షలు కావాలి. 70, 80 లక్షలు ఖర్చుపెడితే కాని **ఒక డయాలసిస్ మెషీన్ అంటే ఒక కిడ్నీ రాదు.** అప్పటికీ కూడ ఆ డయాలసిస్ మెషీన్ ఓ రెండు గంటలో, మూడు గంటలో పనిచేసింది అనుకోండి, పాపం అది అలిసిపోయుంది. ఈ కిడ్నీ అలవటం లేదు. దాన్ని మనం ఎందుకు అలవగొట్టలేమని ఏదో ఎక్స్‌ట్రా ప్రెజర్స్ దాని నెత్తిమీద తెస్తే తప్ప పాపం అది మనం బ్రతికున్నన్నాళ్ళు పని చేస్తూనే ఉంటుంది. నో కంప్లైంట్.

## హృదయం (హార్ట్)

హార్ట్. మామూలుగ మునిసిపాలిటీ వాళ్ళు పంపులు ఉపయోగించి కొన్ని మైళ్ళ దూరం పైపు లైనుని వేస్తే ఎక్కువ దూరం నీరు వెళ్ళదు. ఎక్కడో అక్కడ బ్రేక్‌లు వస్తాయి. మళ్ళీ దాన్ని తవ్వుతూ ఉంటారు, రోడ్ బ్లాక్ అంటారు. ఇంకో చోట కారుతోంది అంటారు, మళ్ళీ తవ్వటం. ఇలా సీరియల్. కాని మన **హార్ట్ ఒక సారి ఇలా కొట్టుకొని ఇలా వెళ్ళేలోపల 55 వేల మైళ్ళ దూరం మన శరీరంలో బ్లడ్ ఫ్లో అవుతుంది.** ఆ పదాలు జాగ్రత్తగా గమనించండి. ఏ డాక్టర్ని అయినా అడగండి. అలా ఎన్ని సంవత్సరాలపాటు జరుగుతోంది? జీవించి ఉన్నన్నాళ్ళు. ఒక్క క్షణమైనా హార్ట్‌కి రెస్ట్ ఇస్తున్నామా? ఇవ్వలేము. హార్ట్‌కి రెస్ట్ ఇస్తే? ఆ హార్ట్ విలువ ఏమని చెప్తారు మీరు? మనం దానికి ఏమి విలువ ఇవ్వగలం? ఇదంతా ఏంటి, భౌతికజగత్తులో హృదయం అనే పదానికి. ఇంకా అసలు హృదయం వెనకాతల చాలా ఉన్నాయి. ఇదే కాకుండా మనం బ్రెయిన్ దగ్గరకు వెళ్దాం. అదొక అద్భుతం.

## స్టమక్ (జీర్ణాశయము)

ఇది కాకుండా స్టమక్ చూడండి. రష్యాలో ఓ పది సంవత్సరాల క్రితం అనుకుంటాను, గడ్డిని పాలగా మార్చటానికి ఒక బయోకెమికల్ ఎంజైమ్స్ ప్రాసెస్‌లో తయారుచేశారు వాళ్ళు. అంటే ఒక 20, 40 కి.మీ. దూరంలో రకరకాల యంత్రాలు పెట్టి దానికి బయోకెమికల్ ఎంజైమ్ రియాక్షన్ ప్రాసెస్ చేస్తే అందులో ఇక్కడ గడ్డి వేస్తే అక్కడెక్కడో ఇంకో బిల్డింగ్‌లో ఎక్కడో పాలు తయారు అవుతాయి. కాని గడ్డి బదులు ఇంకొకటి వేశాము అనుకోండి పాలు తయారుకావు. దానికి మళ్ళా ఇంకొక బిల్డింగ్ కట్టుకోవాలి మీరు. కెమికల్‌గా పాలన్నా, గడ్డన్నా ఒకటే. కాని పాపం ఉన్నది ఇంత చిన్న స్టమక్. మీరు ఏదైనా తినేయండి మీ ఇష్టం. అది దేన్నయినా రక్తంగా మారుస్తుంది. ఇదొక అద్భుతం.

ఈ మిరకిల్ యొక్క అర్థం ఏమిటి అని? 50 వేల రూపాయలు పెట్టి ఆపరేటస్ కొంటేనే వాటిని మనం ఎలా ఉపయోగిస్తున్నాం అనే వివరణ యిచ్చుకోవాల్సి వస్తోంది. ఇంత అద్భుతమైన మానవశరీరాన్ని మనం పొంది, కళ్ళే చూడండి. **మీరు ఏ పార్ట్‌కి ఆ పార్టే చూడండి. ఆ మాజిక్‌కి అంతే లేదు. ప్రపంచంలో ఒక అద్భుతం అది. ఈ మిరకిల్‌ని మీరు ఎలా ఉపయోగించుకుంటారు, దీని అర్థం ఏమిటి అని?**

*దీని (మానవ శరీరము) ధర్మాలు మనకు తెలుసు.*

*కన్ను రంగులను గుర్తించగలదు.*

*చర్మము వేడిని, చల్లదనాన్ని గుర్తించగలదు.*

**ధర్మాలు మనకు తెలుసు. వుయ్ నో ఇట్. కాని అర్థం తెలియదు. ఇంత అద్భుతమైన మానవశరీరాన్ని మనమే నిర్మించుకొన్నాం అన్నది గుర్తుంచుకోండి.** గురువులు రోగాలు తగ్గించేస్తూ ఉండటం, కేన్సర్ పేషెంట్స్ వస్తే వాళ్ళ కేన్సర్ తగ్గిపోయి ఉండటం ఇలా రకరకాల మాజిక్‌లన్నీ కూడ ఈ రెండూ (ధర్మము, అర్థము) తెలియటం వల్లనే. ఒకసారి మనం ఆ ప్రిన్సిపుల్ తెలుసుకొని ఒకసారి దాన్ని ఉపయోగించటం కనక మనం తెలుసుకుంటే ఎన్ని మాజిక్‌లు అయినా చెయ్యొచ్చు. పెన్ ఉంది, తెల్లకాగితం ఉంది. మీకు పాటలు వ్రాయడం అంటూ వస్తే ఎంత అద్భుతమైన పాట అయినా వ్రాయొచ్చు. కాని పాటలు వ్రాయాలి అనే మీన్స్ మీకు లేదనుకోండి. కేవలం అక్షరజ్ఞానమే ఉందనుకోండి, మీనింగ్ లెస్ (అర్థరహితం).

ఈనాడు మానవ జీవితం మొత్తం మీనింగ్‌లెస్ అయిపోయింది. అర్థరహితం అయిపోయింది. అర్థరహితం అనే **పదమే వాడతాం మనం.** ఈ అర్థరహితమైపోయిన మానవజీవితంలో మనం అర్థం ఎక్కడ కోరుకుంటున్నాం మళ్ళీ? మానవజీవితంలో అర్థం కోరుకోవటం లేదు. బయట వ్యవహారాలలో అర్థం కోరుకుంటున్నాం. అదీ మనం చేస్తున్నటువంటి తప్పు. ఒక వ్యక్తి ఏదైనా ఒక మెషీన్‌కి ఆర్డర్ ఇచ్చాడు అనుకోండి. వాడు ఎందుకని ఆర్డర్ యిచ్చుకుంటాడు, అవసరముంటే ఆర్డర్ యిస్తాడు. లేకపోతే ఆర్డర్ యివ్వడు కదా! ఇంత విలువైనటువంటి ఖజానా, కోశములు వీటనే పంచకోశములు అని ఆధ్యాత్మిక జగత్తులో చెప్తూ ఉంటారు. అయిదు శరీరాలు. అయిదు పొరలు. ఇవి ఏ అర్థంతో మనం ఉపయోగించుకుంటున్నాం, ఏం అర్థంతో మనం కల్పించుకున్నాం, దేని గురించి ఎందుకు అవస్థపడుతున్నాం అనేటటువంటి కాన్సెప్ట్ మనకి తెలియాలి. రెండవ పురుషార్థం అది.

## కామము

మొట్టమొదట మన ధర్మాలు తెలియాలి. మనకు ధర్మాలు తెలిసిన తర్వాత ఈ మానవశరీరంలో ఉన్నటువంటి ఈ పంచకోశాలయొక్క అర్థాలు తెలియాలి. అర్థం తెలిసినా కామము, డిజైర్ తెలియాలి. మళ్ళా ఇక్కడ మనం ఆ కామానికి ఒక విపరీతార్థం ఇచ్చుకుని గంగలో దిగిపోయాం మనం. కామం అంటే సింపుల్‌గా ఒక డిజైర్ అంతే. ఒక కోరిక. ఆ కోరికకి మీరు రకరకాల అర్థాలు యిచ్చేసుకోకండి. అది సింపుల్‌గా ఒక కోరిక అంతే. అంచేత ధర్మము, అర్థము తెలిసినప్పుడు మాత్రమే మీరు కామాన్ని ఉపయోగించుకోగలరు. లేకపోతే మీ కోరిక నెరవేరదు. అందుకే మన ఏ కోరికా నెరవేరట్లేదు. ఎంతో ప్రబలమైన నిర్ణయాలు తీసుకుంటూ ఉంటాం. 'ఇంకేముంది, మాష్టారు సీక్రెట్ డాక్ట్రిన్ చెప్తున్నారు, ఇంక మీరు చూసుకోండి మేం సీక్రెట్ డాక్ట్రిన్‌లో ఎక్స్‌పర్ట్స్ అయిపోతాం'' అంటాం. రకరకాలుగా, ఏ విషయం గురించి అయినా మనం వెళ్ళినపుడు ఊపు వచ్చేస్తూ ఉంటుంది. ఊపు వచ్చేసిన తరవాత ఈ డిజైర్ అయితే ఉంది కాని, 'ఎందుకయ్యా నీకు ఈ కోరిక?'' అది లేదు. అంచేత సాధకుడు దీనికి మాగ్జిమమ్ స్ట్రెస్ యివ్వాలి.

## మోక్షము

కోరిక ఏంటో తెలుసు, అది ఎందుకు కోరుకున్నాడో ఆ అర్థం తెలుసు, ఏ ధర్మాలను ఉపయోగించుకుని ఆ కోరిక తీర్చుకోవచ్చో తెలిసినప్పుడు ఏమవుతుంది? ఆ కోరికనుండి వాడు ముక్తుడు అయిపోతాడు.

## నిత్య జీవితంలో ధర్మార్థ కామ మోక్షాలు

కమ్మగా అన్నం తినాలి. ఎలా వండు కోవాలో తెలుసు. ఉప్పు, కారం మొదలైన వాటి ధర్మాలు తెలుసు. ఏం తింటే ఏం అనర్థం వస్తుందో తెలుసు. ఏది తినచ్చో, ఏది తినకూడదో తెలుసు. ఏది ఆ రోజు తినాలో తెలుసు. వండుకుంటాడు. వండుకున్నాక ఏమవుతుంది, మోక్షం వస్తుంది. అంటే తినేసి పైకి వెళ్ళిపోడు. **తినాలి అనేటటువంటి కోరిక నుంచి ముక్తి పొందుతాడు.** ఇవి చతుర్విధ పురుషార్థాలు. ఈ చతుర్విధ పురుషార్థాలకి మనం ఎప్పుడైనా దూరం అయ్యామా? ఎక్కడా దూరం అవలేదు. ప్రతిక్షణము ఏ పని చేసినా ఆ నాలుగే చేస్తాం మనం.


సందేశ తరంగాలు
(మాష్టారి ఆడియో కేసెట్లు)

స్వర్ణయుగములో వస్తున్న ఆర్టికల్స్ తాలూకు కేసెట్లు మరియు వివిధ అంశాలపై మాష్టారు ఇచ్చిన ఆడియో కేసెట్లు ప్రక్కనున్న చిరునామా నుండి లభించును.

కేసెట్ వెల రు. 40/- (పోస్టేజి అదనం)

చిరునామా :
కె. సావిత్రి,
లక్ష్మి మోటారు స్టోర్స్,
పాత బస్టాండ్ వద్ద,
గుంటూరు. 522 003
ఫోన్ : నెం. 220499




# ప్రేమ ధ్యానము

(13-5-98న విజయవాడలో యిచ్చిన ఉపన్యాసము)

## ప్రేమతో కూడిన వాక్శక్తి ద్వారా ఆనందమయ పరిస్థితుల నిర్మాణం

మనం చాలా జాగ్రత్తగా గమనించుకుంటే మానవ జీవితంలో సైన్సు ద్వారా కాని, ఇంకా దేని ద్వారా అయినా సరే రకరకాల మార్పులు మన జీవితాల్లో చూస్తున్నాం. ఈ డెవలప్‌మెంట్ అంతా ఒకే ఒక శక్తి వాక్శక్తి వల్ల వచ్చింది. మనిషికి మిగతా జంతువులకి, మిగతా జంతువులు అని కూడ అనొద్దు. మిగతా ప్రాణులకి గల ఫండమెంటల్ డిఫరెన్స్ భేదం ఏమిటీ అంటే వాక్శక్తి. మనం మన భావాలను కమ్యూనికేట్ చేయగలం. ఈ కమ్యూనికేట్ చేయడం వల్ల మనంతట మనము కష్టపడి ఒక అనుభూతిని పొందకుండా ఆ అనుభూతిని ఇతరుల యొక్క వాక్కు ద్వారా మనం పొందవచ్చు. ఇది కాస్త జాగ్రత్తగా అర్థం చేసుకోండి. అది కనక మనకి అర్థమైపోతే మానవ జీవితంలో మనం పొందలేనటువంటి, కావాలి అనుకున్నటువంటి ఆ ఆనందమయ పరిస్థితులు వాక్శక్తి ద్వారా మనం నిర్మించుకొనగలము. కానీ ఆ వాక్శక్తి ద్వారా ఆనందమయ పరిస్థితులు నిర్మించుకోగలగటానికి ముందు ఒక విశేషమైనటువంటి మానసిక స్థితి మన దగ్గర ఉంటేనే ఆ వాక్శక్తి ఉపయోగపడుతుంది. దానినే రకరకాల పేర్లతో పిలిచారు. భగవంతుడు అన్నారు. ప్రకృతి అన్నారు, కాలపురుషుడు అన్నారు. ఏదైనా మీరు అనండి. మనం అర్థం చేసుకోగలగటానికి ఉపయోగించేటటువంటి అనుభూతి పరమైనటువంటి ఆ మాట ఏమిటీ అంటే ప్రేమ. ఆ ప్రేమ లోపిస్తే మొత్తం పోతుంది. ఆ వాక్శక్తిని మనం ఉపయోగించుకోలేము. అంచేత మనం ఆ ప్రేమతత్వం గురించి కొంచెం ఆలోచిద్దాం. దాన్నే మనం ప్రేమ గురించి ధ్యానము అంటాం.

## వాస్తవిక స్వరూపాన్ని కోల్పోయిన ప్రేమతత్వము

ఈ ధ్యానము అనే పదం కూడ ఈనాడు తన వాస్తవిక స్వరూపాన్ని కోల్పోయింది. ప్రేమించడం అంటే ఈనాడు మనకు తెలిసిన అర్థం ఏమిటీ అంటే మనం చెప్పినట్టు ఎదుటివాడు వింటే వాడి మీద మనకు ప్రేమ ఉంటుంది. మనం చెప్పినట్టు ఎదుటివాడు వినాలి, మనం చెప్పినట్టు పరిస్థితులు ఉండాలి. 24 గంటలు, 365 రోజులు, మనం జీవిస్తోన్నంత కాలం మనకు ఏ విధమైనటువంటి అడ్డంకులు రాకూడదు. పరిస్థితులు అన్నీ సానుకూలపడాలి. సానుకూలపడితే ఓ.కే. సానుకూలపడకపోతే? కాని ప్రేమతత్వం అంటేనే అర్థం ఏమిటీ అంటే మీకు ఏ పరిస్థితులు సానుకూలపడవు. పిల్లవాణ్ణి ప్రేమిస్తున్నారు వాడికి కొంచెం తలనొప్పి వచ్చింది. ఇంక మీరు పడుకోలేరు. రాత్రల్లా మెలకువగా ఉంటారు. మీకు సుఖమే ఉండదు. అదే ప్రేమ అంటే పిల్లవాడు పరీక్షలకి వెళ్ళాలి, ఎంసెట్ పరీక్ష వ్రాయాలి. వాడితో పాటు మీరు రాత్రల్లా కూర్చుంటారు. మీరేం సుఖంగా పడుకోరు. పడుకుని నాకు ప్రేమ ఉంది మాష్టారు అంటే ఏముంది? నమ్ముమంటారా నన్ను? అంచేత ప్రేమతత్వానికి, బాధకి చాలా దగ్గర సంబంధం ఉంది.

## ప్రేమతత్వాన్ని అందించే విశేష ధ్యాన పద్ధతి

ఆ ప్రేమకి బాధకి గల దగ్గర సంబంధాన్ని అర్థం చేసుకోవటానికి ముందు ఆ ప్రేమతత్వాన్ని మనం ప్రకృతి నుంచి తీసుకుని ప్రకృతికే పంచిపెడదాం. ఇది మనం క్రొత్తగా మొదలెట్టినటువంటి ఒక విశేష ధ్యాన పద్ధతి. ఈ ధ్యాన పద్ధతిని మనం క్రొత్తగా అన్నాం. ప్రపంచంలో క్రొత్తగా ఏం లేదు. ప్రకృతిలో క్రొత్తది ఏమీ ఉండదు. అంతా డిస్కవరీయే. రిసెర్చ్‌లే. మళ్ళీ వెతకటాలే. అంచేత ఆ ప్రేమతత్వం యొక్క బేసిస్ అర్థం చేసుకోవటానికి ధ్యానం అనేటటువంటి పదాన్ని మీరు కొంచెం జాగ్రత్తగా అర్థం చేసుకోండి. కళ్ళు మూసుకుని ఏమీ ఆలోచించకుండా కూర్చునేటటువంటి స్థితిని మన యోగ పరిభాషలో ధ్యానం అనం. ఒకే విషయం గురించి నిరంతరంగా అన్ని కోణాలలో తీవ్రంగా ఆలోచించటాన్ని ధ్యానం అంటాం. జాగ్రత్తగా ఆలోచించండి. ధ్యానం అనేది ఉత్తినే చేతులు, కాళ్ళు ముడిచేసుకుని, కళ్ళు మూసేసుకుని మీరు కూర్చుంటే దాన్ని ధ్యానం అనరు.

మాష్టారు, నేను ఇన్ని సంవత్సరాలబట్టి ధ్యానం చేస్తున్నప్పటికి నా మనస్సు నిలవటం లేదు అంటూ ఉంటారు. ఎలా నిలుస్తుంది? మనస్సు యొక్క సహజమైనటువంటి ప్రక్రియ ఏంటీ అంటే ఆలోచించటం. ఆలోచించకపోతే మనస్సు లేదు అని అర్థం. కాని మీరు ఏం చేయాలి. మీ ఆలోచనలను ఒక క్రమపద్ధతిలో పెట్టుకోండి. దీనికి ఉదాహరణగా మనం ఏం ఇస్తాము అంటే సూర్యకిరణాలు భూమి మీద పడుతూ ఉన్నప్పటికి ఏం అవదు. కానీ మధ్యలో ఒక మాగ్నిఫైయింగ్ లెన్స్ ఏదైనా వస్తువు మీద పెడితే ఆ సూర్యకిరణాలన్నీ ఒక బిందువు మీద ఏకత్రితమై దాన్ని కాల్చేస్తాయి. మంట వస్తుంది మనకి. మీరు ఏ విషయం గురించి ఆలోచిస్తున్నారో, ఆ సబ్జక్ట్ మీద అన్ని కోణాలతో మీరు ఆలోచించాలి. ఏ విషయం మీదయితే

మనం ధ్యానం చేస్తున్నామో ఆ విషయం మీద అన్ని కోణాలతో ఆలోచించటం మొదలెడితే ఒకానొక క్షణంలో ప్రకృతి నుంచి ప్రతిస్పందన వస్తుంది. దాన్నే మనం ఇంట్యూషన్ అంటాం. మీ ఆలోచనలలో తీవ్రత లేకుండా, ఆ విషయం మీద మీరు నిరంతరం ఆలోచించకుండా, ఆలోచించటానికి కావలసిన విశేష విధానాలను మీరు ప్రాక్టికల్‌గా మీ జీవితంలో పాటించకుండా ధ్యానం యొక్క ఫలితాలు రావాలి అంటే రావు. ఇది జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

## నియమాలను పాటిస్తూ ఫలితం వచ్చేంత వరకు ధ్యానం కొనసాగించాలి

కేన్సర్‌కి మందు కావాలి! కేన్సర్‌కి మందు కావాలి అంటే ఏం చేస్తున్నాం? చేతులు ముడుచుకుని కేన్సర్‌కి మందు కావాలి అని కూర్చోవటం లేదు. దాని గురించి ఆలోచిస్తాం. కేన్సర్ ఈ కారణాల వల్ల వస్తోంది అని ఆలోచిస్తాం. మనకి ప్రేమ ఎందుకు లేదో ముందు అది తెలియాలి. కేన్సర్ ఏ కారణాల వల్ల వస్తోంది అని ఆలోచించిన తర్వాత ఈ కారణాల వల్ల వస్తోందేమోనని నిర్ణయించుకున్నాక మనం ఏం చేస్తాం? కొన్ని ప్రయోగాలు చేసి ఆ కారణాలను మనం శరీరంలో నివారించటానికి ప్రయత్నం చేస్తాం. ఎక్సపరిమెంట్స్ చేస్తాం. ఇలాగ ఎన్ని సంవత్సరాలు చేస్తాం? ఫలితం వచ్చేంత వరకు. ఎన్ని రోజులు ధ్యానం చెయ్యాలి మాష్టారు? ఫలితం వచ్చేంత వరకు. కేన్సర్‌కి మందు కనిపెట్టాలని కోట్ల కోట్ల డాలర్లు ఖర్చు పెడుతున్నారు, కోట్ల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. చాలా తెలివైన వాళ్ళు ఖర్చు పెడుతున్నారు. కానీ వాళ్ళని మనం కేన్సర్ ఎందుకు వస్తుందో మీకు తెలుసా అని డైరెక్ట్‌గా ప్రశ్నిస్తే ఏం చెప్తారు? తెలియదు. కేన్సర్‌కి ఏవేం కలుపుతే మందు వస్తుందో తెలుసా? తెలియదు. మీరు ఎన్నాళ్ళలో మందు కనిపెడతారు? తెలియదు. మనకి మందు ఏమిటో తెలియదు. అయినా కూడ మనం ఖచ్చితంగా ఎప్పుడో అప్పుడు కేన్సర్‌కి మందు కనిపెట్టగలము. ఉత్తినే కూర్చుంటే కనిపెట్టలేం. అనేక మంది వ్యక్తులు సామూహికంగా ఒక నిశ్చితమైనటువంటి ఉద్దేశ్యంతో కార్యకారణ సంబంధాలు తెలుసుకుని ఈ మందు వేశాం, ఇలాంటి ఫలితాలు వచ్చాయి. ఈ మందును అందులో కలిపాం, ఇలాంటి ఫలితాలు వచ్చాయి అని ప్రయోగాలు చేయాలి. అంతేకాకుండా నిత్యజీవితంలో దాని యొక్క ప్రభావాన్ని గమనించుకుంటూ, నిత్య జీవితంలో రావలసినటువంటి మార్పులు గమనించుకుంటూ మళ్ళీ ఏం చెయ్యాలి? ఆ మందుకి యాంటీడోట్ కాకుండా మళ్ళీ మీ జీవిత విధానంలో ఒక క్రమశిక్షణ మీరు తీసుకురావలసి ఉంటుంది. మీ ఇష్టం వచ్చినట్టు తింటానికి వీల్లేదు, మీ ఇష్టం వచ్చినట్టు జీవించటానికి వీల్లేదు. ఇవంతా చేశాక కూడ మందు పనిచెయ్యలేదు అంటే మళ్ళీ క్రొత్త విధానాలు మనం చూసుకోవాలి.

## లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రేమధ్యానం కొనసాగించండి

మన జీవిత విధానాలలో కూడ ధ్యానము అనేది ఉపయోగపడాలి అంటే పైన చెప్పిన విధంగా విశుద్ధమైనటువంటి వైజ్ఞానిక దృష్టికోణంతో నా జీవితంలో ఇవాళ నేను ఇలా చేశాను, ఇలా జీవించాను, ఇలాంటి మార్పులు వచ్చాయి, ఇలా జీవించబోతున్నాను, ఇలాంటి మార్పులు వస్తాయేమో ప్రయత్నించి చూద్దాం. అనుకున్నట్టు మార్పు రాలేదు. మళ్ళీ ధ్యానంలో కూర్చోండి. ఎందుకు మీకు కావలసినటువంటి మార్పు రాలేదో ఆలోచించండి. ఆ విధంగా కనక మీరు స్టెప్ బై స్టెప్ మీ జీవితాలను మార్చుకుంటేనే ఋషులు చెప్పినటువంటి ఆ ధ్యాన పద్ధతి వల్ల ఏమైనా లాభం ఉంటుంది తప్ప మెకానికల్ అప్రోచ్ (యాంత్రికంగా చేయటం) వల్ల ఉపయోగమేమీ ఉండదు. నాకు ఎక్కడ చాలా ఆశ్చర్యం వేస్తుందీ అంటే ఒక్క ఆధ్యాత్మికతలోనే మెకానికల్ అప్రోచ్ ఉంది. ఏ సంస్థకి నేను వెళ్ళి చూసినా ఆ సంస్థాగతమైనటువంటి నియమాలకు వాళ్ళు బానిసలయిపోతున్నారు తప్ప అసలు దేనికోసం మనం ఇదంతా చేస్తున్నాం అన్నది మర్చిపోయాం. దేనికోసం ఇదంతా చేస్తున్నాం? మీరు రాముణ్ణి పూజిస్తున్నారు, క్రైస్తుని పూజిస్తున్నారు, మహమ్మద్‌ని పూజిస్తున్నారు. ఎన్ని మతాలు ఉన్నాయో! ఈ ప్రక్రియలన్నీ ఎలా చెయ్యాలి, ఎందుకు చెయ్యాలి, దేనికోసం చెయ్యాలి అంటే జవాబు లేదు. ఏదైనా చెప్తే ఏమంటారు అంటే ముక్తి కోసం చేస్తున్నాం అంటారు. ఇలాగ తిరిగి మళ్ళీ ఈ జన్మ-మరణంతో ఉన్న తుచ్ఛమైనటువంటి, పనికిరానటువంటి ఈ జీవితంలో మేము జీవించకూడదు. నువ్వు సృష్టించావా ఈ ప్రపంచాన్ని? నువ్వు ఎవడివి ఈ ప్రపంచంలో జీవించను అంటానికి? మనం సృష్టించింది కాదిది. ఒక విశేషమైనటువంటి ప్రాకృతికమైనటువంటి శక్తి అనండి, భగవంతుడు అనండి, ఒక అతీతమైనటువంటి శక్తి తన ఏ ఉద్దేశ్యాన్ని పూర్తి చేసుకోవటానికో ఈ ప్రపంచాన్ని సృష్టించింది. దాని మీద కూడ మనం అథారిటీగా ఏమీ చెప్పలేం. రేపు ఏం జరగబోతోందో మనకు తెలియదు. నెక్స్ట్ మినిట్ ఏం జరుగుతుందో తెలియదు. చాలా గొప్పగా మనం జన్మజన్మల రాహిత్యాల గురించి మాట్లాడుకుంటాం. దయచేసి మన చుట్టూరా ఉన్నటువంటి సంస్థల్లోని వ్యక్తులు ఈ ముక్తి, జన్మ రాహిత్యాల జోలికి వెళ్ళకండి.

## మానవజీవిత లక్ష్యాన్ని తెలుసుకోవటానికి ప్రేమధ్యానం

ఏ లక్ష్యము వేపు మానవజీవితము, ఏ లక్ష్యములో మానవత్వము వెళ్ళాలో అనే దానిగురించి ఏదైనా ఒక అవగాహన ఏర్పరచుకోగలగటానికి, అర్థం చేసుకోవటానికి కూడ ఈ ప్రేమ అనేటటువంటి దానిమీద మనం ధ్యానం చేయబోతున్నాం.



ఇదంతా ధ్యానమే. ఇప్పుడు నేను చెప్తున్నదంతా గూడ ప్రేమ అనే పదం మీద మనం చేస్తున్న ధ్యానమే. కళ్ళు మూసుకు కూర్చున్నాక మీ ఆలోచనలు ఇలా ఉండాలి. ఉత్తినే కళ్ళుమూసుకు కూర్చుంటే కుదరదు. కళ్ళు మూసుకు కూర్చుంటే ఏమవుతుంది? కాసేపటికి నిద్రవస్తుంది. లేకపోతే కళ్ళు మూసుకునే ముందు ఎలాంటి స్థితిలో మీరున్నారో అంతకంటే తక్కువ స్థితిలో లేస్తారు. యాక్టివ్ ఇంటెలిజెన్స్, కాన్సన్‌ట్రేషన్ (సక్రియమైన బుద్ధి, ఏకాగ్రత) ఒకే ఒక విషయం మీద తీవ్రమైనటువంటి ఆలోచనా విధానాన్నే మనం ధ్యానం అంటాం. దాన్నే ప్రేమ అంటాం.

## ప్రేమ ఉంటేనే ఆసక్తి ఉంటుంది

ప్రేమ ఉన్నటువంటి వ్యక్తులందరూ ఒకచోట చేరతారు. నేను రైల్లో ప్రయాణం చేస్తున్నప్పుడు పేకాట ఆడేవాళ్ళను చూస్తూ ఉంటే నాకు ఎంత ఆనందమేస్తుందో! ఏ విధమైనటువంటి అడ్డంకులు ఉన్నా, ప్రక్కవాళ్ళను జరగమంటారు. సూట్‌కేస్ ఏదో పెట్టేసుకుంటారు. ఎంత ఇరుకులో కూర్చుని అయినా పేకాడేస్తారు. గంటలు గంటలు వాళ్ళకు క్షణాల్లా గడిచిపోతాయి. ఇది వరకు నేను కాశీకి వెళ్ళాల్సి వచ్చినప్పుడు మూడున్నరోజులు పట్టేది. నాతో పాటు వాళ్ళు విజయవాడలో ఎక్కినా వాళ్ళకి రైలు ప్రయాణం అసలు ఎంత ఆనందంగా ఉండేదో! నాకు అదే ప్రయాణం విసుగనిపిస్తే వాళ్ళకు అరే అప్పుడే అయిపోయిందా, ఆట ఇంకా పూర్తికాలేదే అన్పించేది. ధ్యానము! ప్రేమ ఎక్కడవుతే ఉన్నదో, ఆసక్తి ఎక్కడవుతే ఉన్నదో దాని మీద మీరు బోర్ అనేటటువంటి పదం రాదు. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. నాకు ధ్యానం చెయ్యాలని ఉంది మాష్టారూ, కానీ కుదరటం లేదు అంటూ ఉంటారు. సినిమా హాల్లో మూడు గంటలు కూర్చోవటం లేదూ! టీ.వీ. ముందు ఎన్ని గంటలు కూర్చుంటున్నారో మీరు కాస్త లెక్కవేసుకోండి. సినిమా హాల్లో మీరు ఎలా కూర్చుంటున్నారో లెక్కవేసుకోండి. అక్కడ గంటలు గంటలు కూర్చోగలిగిన వాళ్ళు ధ్యానస్థితిలో ఎందుకు కూర్చోలేకపోతున్నారు అంటే ధ్యానస్థితిలో మీ మనస్సును మీరు ఉపయోగించుకోవటం లేదు. మీ ఆసక్తిని మీరు పెంచుకోవటం లేదు.

## లక్ష్యము లేదు కాబట్టే కలసి పని చెయ్యలేకపోతున్నారు

ఐరన్, కాపరు మొదలైనవన్నీ కూడ ప్రకృతిలో ఒకచోట దొరుకుతాయి. ఎందుకు ఒకచోట దొరుకుతాయి అంటే లైక్ ఎట్రాక్ట్స్ లైక్ ( ఒకే విధమైనవి ఆకర్షింపబడతాయి). ఇందాక పేకాటరాయుళ్ళ గురించి చెప్పాను కదా! అలాగే మిగతా అలవాట్లు ఉన్నవాళ్ళు గూడ వాళ్ళ వాళ్ళకి ఏ అలవాట్లు ఉన్నాయో, ఆ అలవాట్లు ఉన్నటువంటి వ్యక్తులతో చాలా హాయిగా సత్సంబంధాలను పెట్టుకోగలుగుతారు. కానీ ఆధ్యాత్మిక జగత్తులో మాత్రము ఆ సత్సంబంధాలను మనం నెలకొల్పుకోలేకపోతున్నాం. మనమందరమూ ఆధ్యాత్మికవేత్తలమే. మనందరికీ భగవంతుడంటే 'ప్రేమ' ఉందిట. కానీ ఆధ్యాత్మిక జగత్తులో కలసి మెలసి పని చేసేటటువంటి సామర్థ్యాన్ని పెంపొందించుకోలేకపోతున్నాం. ఎందుకు పెంపొందించుకోలేకపోతున్నామో నేను మళ్ళీ మళ్ళీ చెప్తున్నాను నేను, లక్ష్యము లేదు. లక్ష్యము లేదు కనక మీరు కలవలేకపోతున్నారు. లక్ష్యము ఉంటే మీరు గ్యారంటీగా కలవగలుగుతారు.

## సాధనా ఫలితం ఎప్పుడోకాదు, తక్షణమే రావాలి

మీ పిల్లవాడు ఎంసెట్ పరీక్షకు చదువుకుంటున్నప్పుడు వాణ్ణి రాత్రి, పగలు చదవమంటారు. వేలకు వేలు ఖర్చుపెట్టినా మీకు ఏ బాధా వెయ్యదు. ఖర్చుపెట్టకపోతే ఎలా మాష్టారు అంటారు. రోజుకి ఓ 14 గంటలో, 15 గంటలో మా పిల్లవాడో, పిల్లో చదువుకోపోతే ఎట్లా మాష్టారు అంటారు. కానీ ఆధ్యాత్మిక జగత్తులో ఒక మాలచేస్తే చాలా మాష్టారు. 24 సార్లు గాయత్రి చెయ్యమంటారా, పోనీ 3 సార్లు చేస్తాం అంటారు. గాయత్రీమంత్రం మీద మా అనుగ్రహాన్ని ఆ విధంగా ప్రకటిస్తాం! మీరు చెయ్యకపోతే అసలు గాయత్రీమంత్రానికి దిక్కులేదేమో పాపం. అది కూడ ఎప్పుడు చేస్తామంటారు, ఆఫీసుకి వెళుతూ చేసుకోవచ్చా మాష్టారు? చేసుకోవచ్చు. కాని అసలు ప్రకృతి యొక్క రహస్యాలన్నిటిని గూడ తెలియచేసేటటువంటి శక్తి ఆ గాయత్రీమంత్రానికి ఉంది. భగవంతుడి వరకు వెళ్ళేటటువంటి మార్గము ఆ బీజాక్షరాలలో ఉంది అని చెప్పినప్పుడు, మనం ఆ మంత్రోచ్చారణ 5 యేళ్ళ బట్టో, 10 యేళ్ళ బట్టో, 20 యేళ్ళ బట్టో, మూడు రోజులు బట్టో చేస్తూ ఉంటే మనలో ఏం మార్పులు వచ్చాయి? ఏం మారాం మనం? అప్పుడే ఎలా తెలుస్తుంది మాష్టారు, టైం పడుతుంది! ఎందుకు టైం పడుతుంది? టైమ్ పడుతుందని ఎవరు చెప్పారు? అన్నం తింటే అప్పుడే కడుపు నిండుతుంది. మళ్ళా ఆకలయితే అది వేరే విషయం. మళ్ళీ అన్నం తింటాం. లైటు వెలిగిస్తే చీకటిపోతుంది అంటే ఎన్ని గంటలకు పోతుంది? ఎంత టైమ్ పడుతుంది? మీకు తెలీదు మాష్టారు, 25 వేల సంవత్సరాలనుంచి ఆ గుహలో దీపాలు ఎవరూ వెలిగించలేదు. మీరేమో చిన్న కొవ్వొత్తి పట్టుకుని వెళ్తున్నారు. 25 వేల సంవత్సరాల బట్టీ ఉన్నటువంటి చీకటి ఒక రోజులో పోతుందా? గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మైశ్రీ గురవే నమః. అంధకారాన్ని పోగొట్టేటటువంటి ఆ శక్తి ఎంత సేపట్లో

మీ అంధకారాన్ని పోగొడుతుంది? తక్షణమే పోగొట్టాలి. ఎందుకు పోగొట్టబడటం లేదు? ఇందాక మైక్ పెట్టాం, వాయిస్ రాలేదు. ఏం చేశాం? మైక్ పెట్టినవాళ్ళు టైమ్ పడుతుంది అన్నారా? మీకు తెలీదు మాష్టారు, శబ్దానికి ఉండే వేగం దానికి ఉంది, ఇప్పుడేగా మీరు మాట్లాడారు. మీరు ఆగండి. ఆ శబ్దతరంగాలు వెళ్ళాలి, వాటిని మళ్ళా ఆ యాంప్లిఫైర్ కేచ్ చెయ్యాలి, మళ్ళా మీకు సౌండ్ రావాలి అంటే కొంచెం టైం పడుతుంది అన్నారా? ఇమ్మీడియట్లీగా లేచాం, ఎక్కడ ఏ లోపం ఉందో దాన్ని సరిచేసుకున్నాం.

## సంకల్పంమీద ప్రేమ ఉంటేనే ధ్యానం ఫలితాన్నిస్తుంది

దేన్ని సవరించుకోవటానికి మరి మీరు ధ్యానం చేస్తున్నప్పుడు. ఆధ్యాత్మిక విధానంలో మీ జీవితాన్ని మార్చుకుంటున్నప్పుడు మీకేవో బాధలు వచ్చాయి. చేస్తున్నారు? ఏం కావాలనుకుంటున్నారు మీరు? ఉద్యోగాలు కావాలి, పిల్లలకి పెళ్ళి కావాలి, బాధలు పోవాలి. ఒకసారి గాయత్రి చేస్తే, ఒకసారి యజ్ఞం చేసేస్తే మీరు అనుకున్నవి అన్నీ జరిగిపోతూఉంటే ఈ స్కూల్సు, ఈ కాలేజస్సు అన్నీ మూసెయ్యాలి. ఇంకెందుకు అన్నీ? అనవసరం. దీంతోనే చెయ్యొచ్చు కదా! ఇది ఆ పనులన్నీ జరగటానికి కావలసినటువంటి ఉత్ప్రేరకంగా, కేటలిస్ట్‌గా పని చేస్తుంది. కాని ఒకటి గుర్తుంచుకోండి, సైన్సులో మనం ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది అనేటటువంటి మాట వాడినప్పుడు చర్య జరగాలి. ముందు మీలో ఇంట్రస్ట్ ఉండాలి. ఇలాంటి మార్పు నీలో రావాలి. కానీ నీలో ఆ మార్పు రావటానికి కావలసినటువంటి శక్తి నీకు సరిపోవటం లేదు, సంకల్ప బలము సరిపోవటంలేదు! ఆ సంకల్ప బలాన్ని మీరు ఈ మంత్రము ద్వారా కానీ, ఈ ధ్యానపద్ధతుల ద్వారా కానీ పొందవచ్చును. ఎప్పుడు? మీరు ఏ సంకల్పము చేసుకున్నారో ఆ సంకల్పము మీద మీకు ప్రేమ ఉంటే. ప్రేమ మీద మీ ఆలోచనా సరళి ఇలా ఉండాలి. ముందు దాని మీద మీకు ఇష్టం ఉండాలి. దాని మీద ఇష్టం లేకపోతే మీరు చేయరు.

మొదటిసారి ఎంసెట్ వ్రాస్తారు. రాలేదు. ఏం చేస్తారు? రెండవసారి ప్రయత్నిస్తారు, మూడవసారి ప్రయత్నిస్తారు. ఓపిక పోతుంది, మానేస్తారు. ఓపికపోదు, మళ్ళీ ప్రయత్నం చేస్తారు. ఎందుకు చేస్తున్నారు? డాక్టర్ అవ్వాలనో, ఇంజనీర్ అవ్వాలనో అనేటటువంటి లక్ష్యము మీద ప్రేమ ఉంది కాబట్టి.

## ప్రేమతత్వ సాధన

మరి మనకి ఆధ్యాత్మిక జగత్తులో దేనిమీద ప్రేమ ఉన్నది. ఏ విధమైనటువంటి ప్రేమ ఉన్నది అన్నది తెలుసుకోవటానికి ఒకసారి `కళ్ళు మూసుకుని మీకు ప్రియాతి ప్రియమైనటువంటి వ్యక్తిని కానీ, పరిస్థితి గురించి కాని ఆలోచించండి. మీ మనస్సులో వచ్చేటటువంటి ఆ భావతరంగాలను కళ్ళు మూసుకుని గుర్తించండి. ఏదైనా సరే. కొందరికి సాయి అంటే ప్రేమ వస్తుంది, కొందరికి కృష్ణుడంటే ప్రేమ. ఆ అనుభూతి మాత్రం మీరు పొందలేకపోతే ఇప్పుడు చెప్పేటటువంటి నెక్స్ట్ ఫీలింగ్ మీకు రాదు. అంచేత మీరు ఎవర్ని ప్రేమిస్తే వాళ్ళను. ఎవరైనా కావచ్చు వాళ్ళు. ఒక వ్యక్తి కావచ్చు, ఒక సంస్థ కావచ్చు, ఆధ్యాత్మికతకు సంబంధంలేని వస్తువు కావచ్చు. ప్రేమ ముఖ్యం. మీకు దానిమీద, ఆ వస్తువుమీద, ఆ వ్యక్తిమీద చాలా ఆసక్తి ఉండాలి. చిన్నప్పుడు జరిగినటువంటి ఏదైనా ఒక భయంకరమైనటువంటి సంఘటన గుర్తుచేసుకుంటే మళ్ళీ హృదయంలో ఆందోళన, బాధ అదీ ఎలా కలుగుతాయో ఈ ప్రేమ గురించి మీరు ఆలోచిస్తున్నప్పుడు ఆ ప్రేమ యొక్క స్పందన అనుభూతి చెందండి. అది చాలా ముఖ్యం. మీరు ధ్యానం ఏం చేయటం లేదు. మీరు ఒక ప్రయోగం చేసుకుంటున్నారు.

## ఆ పులకింతను అనుభూతి చెందండి

మీరు ఏ వ్యక్తిని ఎన్నుకున్నారో, ఏ స్వరూపాన్ని ఎన్నుకున్నారో ఆ ప్రేమ, ఆ మిగతా ఏ ఆలోచనలు రానివ్వకండి. ఏ భక్తుడు యొక్క చరిత్ర మీరు పులకింత, ఆ గగుర్పాటు . అది లేకుండా ఆధ్యాత్మిక జగత్తులో మీకు ప్రవేశము లేదు. ఏ భక్తుడు యొక్క చరిత్ర మీరు చదివినా ఆ నామము వింటే వాడు `పులకించి పోతాడు. గంటలు, గంటలు ఆ స్థితిలోకి వెళ్ళిపోతాడు. ఎంచేత వెళ్ళిపోతాడు అంటే ఆ నామం మీద ఉన్నటువంటి ప్రేమ. ఆ ప్రేమ, ఆ పులకింత, ఆ ఆనందమయస్థితిలో అనుభూతి చెందుతూ ఒక్క రెండు నిముషాలు మౌనంగా ఉందాం. ఆ పులకింత తెచ్చుకోవాలి. ఆ పులకింత లేకపోవడమే మన వీక్ పాయింట్. ఆధ్యాత్మిక జగత్తులోకి మనకి ప్రవేశం లేకపోవటానికి కారణం ఈ పులకింత లేకపోవటమే. ఆదర్శం మీద, లక్ష్యము మీద ఈ ప్రేమ లేకపోవడమే. ఇది ఉంటే అన్నీ వస్తాయి. చాలా జాగ్రత్తగా నేను చెప్తున్నటువంటి సూచనలను పాటించండి. ఆ నామము కానీ, ఆ రూపము కానీ ఏదవుతే మీరు ఎన్నుకున్నారో దాన్ని చూడకండి. ఆ పులకింతను అనుభూతి చెందండి. ఆ ప్రేమ, ఆ ఆనందం రిలీవ్ ఇట్. తిరిగి మళ్ళా ఆ ప్రేమను మీరు అనుభవించండి.

## ప్రేమ ఉంటే కష్టాలు లెక్కచేయం

ఆ ప్రేమను అనుభవించటానికే స్తోత్రాలన్నీ కూడ. మనం ప్రేమించేవాళ్ళు మనకి ఎంతో అందంగా కనిపిస్తారు. ఇంక



ప్రపంచంలో అంతా వాళ్ళే అనిపిస్తుంది. అదే భావనతో ఋషులు చేసినటువంటి ఈ స్తోత్రాలన్నీ కూడ మిమ్మల్ని ఆ భావన పెంపొందించుకోవటానికి ఉపయోగించుకోమని చెప్తే. ఆ స్తోత్రాలన్నీ భావరహితంగా ఆ నామాల వెనకాతల ఉన్నటువంటి భావాలు తెలీకుండా మనం పారాయణ చేస్తే ఏం లాభం? కూర్చోవటానికి విసుగ్గా ఉంది, బాధగా ఉంది అంటేనే మీకు ప్రేమ యొక్క స్పందన రాలేదు అని అర్థం. ప్రేమ అంటేనే మీకు చెప్పానే ఎంత బాధగా ఉన్నా సహించి దానికోసం పోరాడటం. చిరంజీవి ఫాన్స్‌ని చూస్తే భలే ముచ్చటేస్తుంది నాకు. ఫస్ట్ షో! మండుటెండలో, బేనర్స్ కూడా కట్టి, ఆ ఎండాకాలంలో ఆ కొట్లాటలో బట్టలన్నీ చింపేసుకుంటున్నారు ఎందుకు అంటే టిక్కెట్టు కోసం ప్రయత్నిస్తున్నారు. వెళ్ళి చూసి వస్తారు. ఎండలో బట్టలు చిరిగిపోయినా, ఏమయినా కూడ, ఎండాకాలంలో ఆ మ్యాట్నీ షోలో జనరేటర్ మీద చూపిస్తున్నాం కనక ఫేను వెయ్యము అన్నాకూడా ఆ కరెంటు రాహిత్యస్థితిలో వాళ్ళకి ఆ శక్తి ఎక్కడనుంచి వచ్చింది? వాళ్ళకి చిరంజీవి మీద ప్రేమ ఉంది కాబట్టి. వాళ్ళకి ఒక సినిమా యాక్టరు మీద ఉన్నటువంటి ప్రేమ మీరు భగవంతుడు మీద తెచ్చుకోలేక పోతున్నారు. ఆ ప్రేమ తెచ్చుకోండి.

## అణువణువునా వ్యాపించిన ఆ సత్తాకి స్పందించండి

సర్వవ్యాపకుడు, సర్వసమర్థుడు, సర్వశక్తివంతమైనటువంటి ఆ అనంతశక్తి ఎక్కడుంటుంది? ప్రతీ చోటా ఉంటుంది. ఈ చోటా ఉంటుంది, అణువణువులో ఉంటుంది, మీలో ఉంటుంది, మీ లోపల ఉంటుంది. మరి దాని ఉనికిని అనుభూతి చెందటానికి ట్రై చేయండి. ఆ పులకింత, ఆ ప్రేమతత్వాన్ని మనసులో ఉంచుకుంటూ సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి, అణువు అణువునా వ్యాపించి ఉన్నటువంటి, సర్వసమర్థుడైనటువంటి మన బాధలను క్షణంలో తీసివేయగలిగేటటువంటి ఆ అద్భుతమైనటువంటి శక్తి మనలోనే ఉన్నప్పటికి, మన చుట్టూ ఉన్నప్పటికి దానిలోనే మనం జీవిస్తూ కూడ దానికి స్పందించలేకపోతున్నాం. మనకి ఆ అనుభూతి రావటం లేదు. ఎలా వస్తుంది మరి? సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి ఆ శక్తిని నేను అనుభూతి చెందలేకపోతున్నానే అనే ఆర్తిని స్పందింపచేసుకోండి. శ్రీరామకృష్ణ పరమహంస కాళికాదేవిని ఉపాసన చేస్తున్నప్పుడు "ఒక రోజు గడిచిపోయింది తల్లీ! నీ దర్శనం నాకు కాలేదు" అనేవాడు. ఇక్కడో, గుడికి వెళ్ళిపోతాం కాని, మనస్సు భగవంతుడి మీద ఉండదు. ఇప్పుడే మీ మనస్సు నేను చెప్పే మాటల మీద లేదు. ఇంక గుడి దగ్గర ఏం ఉంటుంది? అది లేకుండా ఓ కొబ్బరికాయ కొట్టేసి, నాకు అర్హత ఉన్నా లేకపోయినా నువ్వు ఆ పని చేసిపెట్టేయ్! మీరు అర్హ త ఉన్నా లేకపోయినా మీకు భగవంతుడు ఆ పని చేసిపెట్టేస్తే పరిస్థితి ఎంత గందరగోళంగా ఉంటుందో చూసుకోండి. అలాగ కుదరదు. మీరు చాలా శ్రమ పడాలి.

## ఆ సర్వసత్తాలో కరిగిపోండి

ఆధ్యాత్మిక జీవితంలో మీరు పైకి రావాలి అంటే, సర్వవ్యాపకత్వం మీకు అర్థం అవ్వాలి అంటే, సర్వసమర్థత మీకు అర్థం అవ్వాలి అంటే, సర్వజ్ఞత్వం మీకు అర్థం అవ్వాలి అంటే అందులో దూరిపోండి. రామకృష్ణ పరమహంస చెప్తూ ఉండేవాడు, ఉప్పుతో చేసినటువంటి బొమ్మని సముద్రంలోకి తీసుకెళ్ళి ముంచుతే ఏమవుతుంది? సముద్రమే ఉంటుంది. మీరు ఉండ కూడదు. ఆ సర్వశక్తిమంతంలో సర్వవ్యాపకత్వంలో కరిగిపోండి చూద్దాం! ఆ అద్భుతమైనటువంటి శక్తి ఏదయితే ఈ ప్రపంచాన్ని నడిపిస్తోందో అందులో కరిగిపోండి చూద్దాం! నేను చెప్తున్నప్పుడే మీకు కరగాలని లేదు. ఇంక ఇంటిదగ్గరికి వెళ్ళి ఏం చేస్తారు మీరు? ఇక్కడే కరిగిపోవచ్చేమో మీరు, ఇక్కడే ఆ అనుభూతి రావచ్చేమో! ఈ సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి, సర్వ సమర్థమైనటువంటి, సర్వశక్తివంతమైనటువంటి ఆ శక్తి మన శరీరం యొక్క అణువు, అణువులోనూ నిబిడీకృతం అవుతోంది. ప్రతీ అణువు ఆ శక్తికి స్పందిస్తోంది. మనం దానికి లొంగిపోతున్నాం.

## మిమ్మల్ని మీ సమస్యల్ని ఆ సర్వసత్తాకి సమర్పించండి

ప్రతీ అణువులోనూ స్పందిస్తోన్న ఆ సర్వసత్తాకి లొంగిపోండి. " నువ్వు నన్ను ఎలా మార్చదల్చుకుంటే అలా మార్చు. సర్వజ్ఞుడవయినటువంటి నిన్ను అల్పజ్ఞుడనైనటువంటి నాకు, నువ్వు ఈ పనిని ఇలా చేసిపెట్టు అని అడిగే హక్కులేదు. కాని ఏం హక్కు ఉంది? "నాకు సుఖంగా లేదు, ఈ పరిస్థితులు నాకు అనుకూలంగా లేవు. విసుగ్గా ఉంది. నా కుటుంబ సభ్యులతో నేను కలసి మెలసి జీవించలేకపోతున్నాను. నా కొలీగ్స్‌తో, నా ఆఫీసర్స్‌తో నేను కలసి మెలసి జీవించలేకపోతున్నాను.' `జీవించగలం. ప్రకృతి అంతా గూడా యూనివెర్స్. ఒకే ఒకపాట. యూని అంటే ఒకటి, వెర్స్ అంటే పాట. భగవద్గీత, ఆ భగవంతుడు యొక్క గానము. గానములో అపశృతికి తావు లేదు. మన శరీరంలో ఉన్నటువంటి అణువులలో ఏవిధమైనటువంటి అపశృతి లేదు. ఎంచేత? ప్రకృతిలో ఉన్నటువంటి ఆ అద్భుతమైనటువంటి శక్తి మన శరీరంలో ఉన్నటువంటి అణువులను, కోశములను సవరిస్తోంది కనక. దీన్ని మీరు కరెక్ట్‌గా అనుభూతి చెందగలుగుతే మీకు రోగమే రాదు. మీరు బాధలే ఉండవు. శారీరకమైనటువంటి బాధలేం ఉండవు. ఖచ్చితంగా ఉండవు, అది నా అనుభూతి. నాకు అనేక రకాలైనటువంటి బాధలు శారీరకంగా వచ్చినా,

కార్యక్రమాలలో ఏ విధంగా, ఏవిధమైనటువంటి మార్పు లేకుండా చేసుకోగలుగుతున్నాను అంటే కారణం అదొక్కటే. మరి మీరెందుకు చేసుకోలేరు? సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి, సర్వజ్ఞత్వము కలిగినటువంటి, సర్వసమర్థమైనటువంటి ఆ శక్తి చేతిలో మీ శరీరాలు వదిలేస్తే మీ శరీరంలో ఉన్నటువంటి బాధల్ని అది అద్భుతముగా నయము చేయగలదు. మీరు దాన్ని వదిలేరేగా! వదిలేయండి ఈ క్షణంలో. హాయిగా ఆ అద్భుతమైనటువంటి శక్తిలో తేలియాడండి.

## మీ కుటుంబ సభ్యులపైకి ఆ ప్రేమను ప్రసరింపజేయండి

మెల్లిగా మీ కుటుంబ సభ్యులందరి మీద కూడా ఆ సర్వశక్తివంతమైనటువంటి శక్తి ప్రసరిస్తుంది. అనుబంధం, తండ్రుల్ని, గురువులు చెప్పినటువంటి వేదాలలోని ధర్మాన్ని పుస్తకాలలో లేదు. అది అర్థం చేసుకోండి. సైన్సు పుస్తకాలలో లేదు. ప్రకృతిలో ఉంది. కాని ప్రకృతిలో ఉన్నటువంటి నియమాలు మీకు అర్థం అవ్వటానికి మీరు పుస్తకాల్లో వ్రాసుకున్నారు. కాని పుస్తకాలు మాత్రమే చదివి, నిత్య జీవితంలో ఆ సైన్సు నియమాలను మీరు ఉపయోగించుకోకపోతే లాభం లేదు. "బైబిల్" మీద పెద్ద పుస్తకం ఉండటం మా యింట్లో అంటే ఏం లాభం? అలాగే ప్రకృతిలో ఉన్నటువంటి, మనకి చాలా దగ్గరగా ఉండేటువంటి సర్వవ్యాపి కనక దాంట్లో మన కుటుంబ సభ్యులందర్నీ పెట్టండి. ఆ పులకింతలో అందర్నీ తీసుకెళ్ళి వదిలెయ్యండి అందులో. మీరు పెట్టేదేంలేదు, వాళ్ళున్నారు. ఆ సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి ఆ శక్తిలో, ఆ ప్రకృతిలో అందరమూ జీవిస్తున్నాం. మన మందరమే కాదు, ఈ గ్రహాలు, నక్షత్రాలు, అణువణువు అన్నీ కూడా ఆ కాస్మిక్ ఎనర్జీ, సర్వవ్యాపకమైనటువంటి ఆ శక్తిలోనే ఉన్నాయి. దాన్ని మనం గుర్తిస్తున్నాం. గుర్తించండి. ఆ అద్భుతమైనటువంటి ప్రేమ యొక్క శక్తి, భగవంతుని యొక్క శక్తి, సర్వవ్యాపకమైనటువంటి శక్తి మన కుటుంబ సభ్యులందరి మీదా ప్రసరిస్తోంది! అనుబంధం, ఐకమత్యం ఆటోమాటిక్‌గా వస్తుంది. విశేషమైనటువంటి ఒక వ్యక్తి మీద కానీ, కుటుంబ సభ్యులమీద కాని కొన్ని దురలవాట్లు ఉన్నాయి వాళ్ళకి. వాళ్ళని ఆ అలవాట్లలోంచి బయట పడెయ్యాలి మీరు. లెక్చర్లిస్తే వాళ్ళు బయటపడరు. సిగరెట్ త్రాగడము ఆరోగ్యానికి హానికరము అని సిగరెట్ పేకెట్ మీద ఉంటుంది. కాని త్రాగుతాం మనం. కారణం ఏమిటి? ఎక్స్‌ప్లెయిన్ చేస్తే, జ్ఞానపరంగా, ఇంటలెక్చువల్‌గా ఒక విషయాన్ని అర్థం చేసుకుంటే మీలో మార్పు రాదు. భావనాపరంగా మార్పు రావాలి. అదే ఒక మొక్కు మొక్కుకున్నారనుకోండి, ఈ అయ్యప్ప స్వామి భక్తులు వాళ్ళూ వాళ్ళకి ఎన్ని దురలవాట్లు ఉన్నా ఆ 40 రోజులు ఖచ్చితంగా వాని జోలికి వెళ్ళరు. ఎందుకంటే భావన ఎక్కువ తీవ్రంగా ఉంది కనక. మీ కుటుంబ సభ్యులలో ఎవరిలో మీరు మార్పు రావాలనుకుంటున్నారో వాళ్ళని ఆ భావ తీవ్రతలో పెట్టుకోండి. మీరు చెప్పినట్టు వాళ్ళు మారిపోవాలి, వాళ్ళు మీకు బానిసలు అయిపోవాలి అంటే మాత్రం కుదరదు. అలాంటి భ్రమ మాత్రం పెట్టుకోకండి. ఎవరూ ఎవరికీ బానిసలవ్వరు. ఎవరి వ్యక్తిత్వం వాళ్ళది. ఎవరి జీవిత విధానం వాళ్ళది. కానీ ఏమవుతుంది? స్పర్థలు తగ్గుతాయి. ఆ శక్తిని ఆ వ్యక్తుల మీద ప్రసరింపజేస్తూ కలిసి మెలిసి జీవించడం నేర్చుకుంటాం మనం.

## మీ కొలీగ్స్, స్నేహితులపైన ఈ ప్రేమను ప్రసరింపజేయండి

ఇదే విధానంలో మీ కొలీగ్స్, మీ ఫ్రెండ్స్ వాళ్ళందరి మీదా కూడ ఈ అద్భుతమైనటువంటి ప్రేమమయశక్తి ప్రసరిస్తోంది! ప్రసరింపజేయండి. ఈ ఒక్క చిన్న ఆలోచనా విధానము పాటించండి. మీ మనస్సుని (ధ్యానంలో) ఖాళీగా ఉంచకండి. ఆ శక్తిని అనుభూతి చెందండి. అది "అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్" ఆ శక్తిని ఉపయోగించుకుంటూ బాధకాని దుఃఖమ్ముల్లా ఎందుకు కూర్చోవాలి మనం? కరెంటు ఉండి ఉపయోగించుకోలేకపోతే ఏమంటాం మనం? ఆ అఖండ మండలాకారం, అణువణువునా ఉన్నటువంటి ఆ శక్తిని ఉపయోగించుకుని కలిసి మెలిసి మనం జీవించగలగాలి. సీనియర్స్, జూనియర్స్, కొలీగ్స్ రకరకాలైనటువంటి ప్రాబ్లమ్స్ ఉంటాయి మనకి. ఆ ప్రాబ్లమ్ మీద ఈ శక్తిధారలు ప్రసరింపజేసి, ఒక భగవంతుని యొక్క గీత, ఒక యూనివర్స్. ఒక ఆనందమయమైనటువంటి జీవితాన్ని జీవించగలుగుతున్నాము అని భావిస్తూ కొంత మందితో మనకు అసలు పడదు. కుటుంబ సభ్యులు కాని, బయటి వాళ్ళు కాని. ఇప్పుడు వాళ్ళని మనసులో ఉంచుకుని ఈ ప్రేమశక్తిని ఎంతసేపు మీరు ప్రసరింపగలుగుతారో ప్రసరింపజేసి ధ్యానం ముగించుకోండి.

## ప్రేమధ్యానంతో కార్యక్రమాలు మొదలుపెట్టండి

ఈ ప్రేమధ్యానం ప్రొద్దున్నా, సాయంత్రం చేసుకోండి. మనము మన కార్యక్రమాలు మొదలుపెట్టేముందు ఈ విధానాన్ని మనం అలవాటు చేసుకుందాం. అంటేర ఒక్కసారి అలా కళ్ళు మూసుకుని ఒక్క నిముషం పాటు మీరే ప్రేమ అయిపోండి. అద్భుతమైనటువంటి ఆ శక్తిధారలు మీ నుంచి ప్రపంచం అంతటా వ్యాపిస్తున్నాయి అనే భావన చేసుకొంటూ మీరు ఎంతసేపు అలా హాయిగా ఉండగలరో అంతసేపు ఉండండి.

- స్వస్తి -



# మరలా 24 కోట్ల సంవత్సరాల తర్వాత వచ్చే అరుదైన

# యుగసంధి కాలము

(13-5-98 న విజయవాడలో ఇచ్చిన ఉపన్యాసము)

## ప్రేమ ధ్యానము

ఒక నిముషం పాటు కళ్ళు మూసుకుని మీరే ప్రేమ అయిపోండి. అద్భుతమైనటువంటి ఆ ప్రేమ శక్తిధారలు మీ నుంచి ప్రపంచం అంతటా వ్యాపిస్తున్నాయి అనే భావన చేసుకుంటూ ఒక నిముషం కూర్చున్నాక అసలు మనం ఇక్కడ ఎందుకు కలుసుకున్నామో దాని గురించి చర్చిద్దాం. కాని ఈ ప్రేమమయ వాతావరణం లేకుండా నేను తరవాత చెప్పబోయేది మీకు అర్థం కాదు. అందువల్ల ఈ ప్రేమ, ఆ ఫీలింగ్, ఆ ఎమోషన్ మనసులో నింపుకుని మూడుసార్లు అందరం కలిసి ఓంకారం చేద్దాం.

ఓం....... ఓం....... ఓం.......

ప్రేమకు ప్రతీక అయినటువంటి ఆ గురువును స్మరిస్తూ ఆ శక్తికి సమర్పణ చేసుకుందాం.

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీ గురవేనమః

అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవేనమః

## ప్రకృతిలో జరుగుతోన్న ముఖ్యమైన మార్పులు

ఈనాడు మనం ఇక్కడ కలుసుకోవటానికి ముఖ్యమైనటువంటి కారణం ఏమిటంటే ప్రకృతిలో జరుగుతున్నటువంటి, జరగబోయేటటువంటి కొన్ని ముఖ్యమైనటువంటి మార్పులు. ఈ ముఖ్యమైనటువంటి విషయాలు మీ వరకు చేరవేస్తే మనమందరము కూడా కలిసి ఆ రాబోయేటటువంటి కొన్ని పరిస్థితుల్ని ఎదుర్కొనటానికి కావలసినటువంటి పరిస్థితులు మనం క్రియేట్ చేసుకోగలం. ముఖ్యంగా ఇక్కడ మనం అర్థం చేసుకోవలసింది, మనుష్యులు అర్థం చేసుకోవలసింది ఏంటంటే వాడి గురించి తప్ప, ఇంక వాడు దేని గురించి ఆలోచించడు. నా కుటుంబం బాగుంటే ఓ.కె. బాగా నాకు నిద్రపడితే ఓ.కె. సెల్ఫ్ సెంటర్డ్! స్వార్థం అనుకు నేను. స్వకేంద్రీకృతం అయిపోయాం మనం. ఈ స్వకేంద్రీకృతం అయిపోవటం వల్ల వచ్చేటటువంటి ప్రమాదం ఏంటి అంటే ప్రకృతిలో జరిగేటటువంటి అత్యద్భుతమైనటువంటి మార్పుల్ని మనం గమనించటం లేదు.

## ఒకే విధమైన కార్యక్రమాలు సాగే సంధ్యాకాలము

మన చుట్టూరా ఏం జరుగుతోందో ఎందుకు గమనించాలి. దేని కొరకు గమనించాలి అని చెప్తున్నప్పుడు సాధారణంగా ఏం జరుగుతుంది అంటే సూర్యోదయం అవుతుంది. మనం నిద్రలేస్తాం. మన పనులు మనం చేసుకుంటూ వెళ్ళిపోతాం. ఒక రోజుకీ, ఒకరోజుకీ రోజుని వర్కులో ఏమీ మార్పు ఉండదు. మనం లేచి సంతకం క్రింద పెట్టే చెట్లలో తేడా ఉండొచ్చేమో కాని. మిగతా మన జీవిత విధానాలలో ఏ విధమైనటువంటి తేడాలు ఉండవు. కానీ ప్రకృతిలో సంధికాలాలు అని వస్తూ ఉంటాయి. సాయం సంధ్య, ప్రొద్దున్న సంధ్య అని. ఆ సంధ్యాకాలంలో మొత్తము మానవజాతి ఒకే రకమైనటువంటి కార్యక్రమాలు చేయడం ఉంటుంది. కొంచెం జాగ్రత్తగా, నేను చెప్పేది మీకు అర్థం అయితే ఈ సమావేశానికి ఉద్దేశ్యం కూడ అదే. రాత్రి అవుతోంది. సుమారు 10 గంటలు ఆ కాలం సంధ్యాసమయం అనుకుందాం. ఏం చేస్తాం? మొత్తం మానవజాతి, వాడు ప్రెసిడెంట్ కావచ్చు, లేబరర్ కావచ్చు, ఎవరైనా కావచ్చు. వాళ్ళందరూ దేనికి ఉపక్రమిస్తారు? నిద్రకు ఉపక్రమిస్తారు? ఆ టైమ్ పీరియడ్. డే టైము (పగలు) అంతా వాళ్ళు ఎలా గడుపుతారు అంటే విభిన్న మైనటువంటి కార్యక్రమాలతో, విభిన్న మనస్తత్వాలతో, విభిన్నమైనటువంటి ఆదరణతో జీవిస్తూ ఉంటారు. కానీ ఆ సంధ్యాకాలం, నిద్రపోయేటటువంటి టైమ్ము, జాగ్రదావస్థ నుంచి నిద్రావస్థలోకి వెళ్ళేటటువంటి ఆ సంధ్యాకాలము ఎప్పుడైనా కావచ్చు. కొంత మందికి అది రాత్రి ఒంటిగంట కావచ్చు. కొంత మందికి పదున్నరే కావచ్చు. దాని గురించి మనం మాట్లాడుకోకుండా ప్రపంచంలో నిద్రపోదాము

అనేటటువంటి ఒక సంకల్పానికి వచ్చిన వ్యక్తులు అందరికీ కూడ అదొక జంక్షన్, అదొక యోగము, అదొక సంధి. ఆ సంధి కాలంలో మనం ఏం చేస్తూ ఉంటాం? ఒకే రకమైనటువంటి కార్యక్రమం చేస్తూ ఉంటాం.

### ఉదయ-సాయం సంధ్యల విశిష్టత

అలాగే ఇంకొక సంధికాలం ఉంది, నిద్ర లేవటం. నిద్రలేచాక మీరు వేరు వేరు కార్యక్రమాలు చేసుకోవచ్చు. కానీ నిద్రలేవటము అనేదటువంటి ప్రక్రియ ఉందే అది ప్రకృతిలో ఉన్నటువంటి ఎంత అద్భుతమైనటువంటి ప్రక్రియో మీరు గమనించుకుంటే, మీరు రోజూ చేస్తున్నారు అది. రాత్రి పడుకుంటున్నారు, మొత్తం మర్చిపోతున్నారు మీరు. ఎంత ఆవేదన ఉన్నా, ఎన్ని బాధలున్నా, శరీరం ఎలా ఉన్నా, రేపటి ప్రోగ్రామ్స్ ఎలా ఉన్నా, ఏదైనా అన్నీ మర్చిపోతారు. కొంతసేపు పడుకుంటారు. మళ్ళీ సంధికాలం వస్తుంది. నిద్రలోంచి మళ్ళీ మీరు మెలకువలోకి వస్తారు. వచ్చిన మరుక్షణం ఏది ఎక్కడ మీరు ఎలా వదిలేశారో అవన్నీ మళ్ళీ మీకు చుట్టుకుంటాయి. ఏ విధమైనటువంటి మార్పులు రావు. కాని ఋషులు ఏం చెప్పన్నారు అంటే, మహానుభావులు ఏం చెప్పన్నారు అంటే సంధికాలంలో కనక మీరు విశేషమైనటువంటి ప్రయత్నం చేస్తే నిద్రపోయినవాడు వేరొక స్థితిలో నిద్రలేస్తాడు. ఈ భావాన్ని జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

### 1980 నుండి 2000 వరకు మానవజాతికే సంధికాలము

ఈ మొత్తము మానవజాతి గత 18 యేళ్ళ బట్టీ ఒక విశేషమైనటువంటి సంధికాలంలో అడుగుపెట్టినది. ఆ సంధికాలాన్ని మీరు ఉపయోగించుకోకుండా ఎలా ఉన్నవాళ్ళం అలాగే జీవిస్తే ప్రమాదం ఏం జరగదు, ఏం అయిపోదు. చాలా మంది నన్ను అడుగుతూ ఉంటారు "మాష్టారూ! కొంప మునిగి పోతుందిట, ప్రపంచం నాశనమైపోతుందిట, ఇదై పోతుంది, అదై పోతుంది" అని. నిజమే. నిద్రపోతున్న వాడికి ప్రతీరోజు రాత్రి ప్రపంచం నాశనమైపోతుంది. అవటం లేదా? మీకు ప్రతీ రోజు రాత్రి ప్రపంచం నాశనమవుతోంది, లీనమైపోతోంది. ఎందులో లీనమైపోతోందో మీకు తెలీదు. మీ బంధువులు, మీరు, స్వయంగా మీ యొక్క ఉనికి లీనమైపోతోంది. ఎప్పుడో నాశనమైపోవటం ఎందుకు, ప్రతీ రోజూ రాత్రి నాశనమైపోతోంది. కానీ మనకి ఏంటీ ధైర్యం అంటే మళ్ళీ మనం నిద్రలేస్తే ఆ బాధలన్నీ మనకి ఉంటాయి. పరీక్షకి చదువుకోవాలి, అప్పుడు భలే నిద్రవస్తుంది. టి.వి. సినిమా చూస్తూ ఉంటాం, అస్సలు నిద్రరాదు. "ఉండు మమ్మీ! ఇంకాసేపు చూస్తాను" అప్పుడు మాత్రం నిద్రరాదు. మామూలుగా అయితే మాత్రం తొమ్మిదిన్నరకి నిద్ర వచ్చేస్తుంది.

సంధికాలంలో మీరు కావాలంటే నిద్రలోకి దూరిపోవచ్చు. అక్కర్లేదు అనుకుంటే మెలకువగా ఉండొచ్చు. మెలకువగా ఉండి ఏం చెయ్యాలి? "ఇవాళ పక్కింటి వాళ్ళింట్లో ఏం కూర చేశారు, వాళ్ళు ఏ రంగు బట్టలేసుకున్నారు, వాడు ఎంత వెధవో, అసలు మీకు తెలీదు గాని మాష్టారు! వాడు ఎంత వెధవంటే" ఇలాంటి కబుర్లు మాట్లాడుకుంటూ కూర్చుంటే మీలో ఏం మార్పూ రాదు. అలా కాకుండా మెలకువగా ఉన్నటువంటి ఆ కాలంలో, ఏ కాలంలో? సంధి కాలంలో, నిద్రపోకుండా, నిద్రను ఆపుకుని మీరు మెలకువగా ఉన్నటువంటి స్థితిని కంటిన్యూ చేస్తూ మీరు మంచి క్వశ్చన్స్, ఇంపార్టెంట్ క్వశ్చన్స్ చదువుకుని నెక్స్ట్ డే పరీక్షకు వెళితే ఏమైతుంది? మిగతా వాళ్ళు వ్రాయలేనటువంటి క్వశ్చన్స్‌కి మీరు ఆన్సర్స్ వ్రాయగలుగుతారు. మామూలుగా ఉండేటటువంటి మీ జీవితం సడన్‌గా మారిపోయి మీరు రేంకర్ అయిపోతారు. ఓ డాక్టరో, ఓ ఇంజనీరో ఏదో అయిపోతారు మీరు. ఎందువల్ల అయ్యారు? ఈ సంధికాలాన్ని ఉపయోగించుకున్నారు కనక.

### సంధికాలంలో తక్కువ ప్రయత్నం - ఎక్కువ లాభం

ఈ సంధికాలాన్ని మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. శివరాత్రి ఉపవాసం ఉంటారు, ఒకే టికెట్టు మీద మూడు సినిమాలు చూస్తారు. చూడండి, నాకేం అభ్యంతరం లేదు. కానీ మీకు ఆ శివరాత్రి గురించి మన శాస్త్రాలలో ఏ విధమైనటువంటి ఫలితాలు చెప్పబడి ఉన్నాయో ఆ ఫలితాలు లభిస్తాయి అని నిజంగా అనుకుంటున్నారా మీరు? లాజికల్‌గా ఆలోచించండి. మన యొక్క ఇన్నోసెన్స్, అమాయకత్వం చూసి ఒక్కొక్క సారి నాకు భలే నవ్వొస్తూ ఉంటుంది. రూపాయి పావలా - గోదానం. సర్వాభావే అక్షతాన్ సమర్పయామి. భగవంతుడికి మనం అలా సమర్పిస్తూ ఉంటాం. అవన్నీ తీసుకురావడం ఎందుకు మాష్టారు, సర్వాభావే అక్షతాన్ సమర్పయామి. మీ సకల కోరికలు ఈ అక్షంతలతో తీరిపోగాక అని భగవంతుడు తిరిగి అక్షంతలు ఇస్తే ఏమవుతుందో? ఓ ఇంజనీర్ అవ్వాలనుకుంటే, ఓ డాక్టర్ అవ్వాలనుకుంటే మీకు ఎంత పెట్టుబడి, ఎంత శ్రమ అవసరమౌతోంది? మరి ఆధ్యాత్మిక జగత్తులో, ఏ విద్య తెలుసుకుంటే ప్రపంచంలో ఉన్నటువంటి అన్ని రహస్యాల్లు మీకు బోధపడిపోతాయో ఆ రహస్యాలు తెలుసుకోవటానికి మీరు చేస్తోన్నటువంటి ప్రయత్నాలు ఏంటి? కాని ఈ సంధికాలంలో తక్కువ ప్రయత్నము, ఎక్కువ లాభము చాలా తమాషాగా జరుగుతుంది.



### భగవద్గీత యిచ్చిన ఒక ఫార్ములా పై ప్రయోగం

మీలో నమ్మున్నటువంటి వాళ్ళు ఎవరైనా ఉంటే ఒక చిన్న ఎక్స్‌పెరిమెంట్ చేసి చూడండి. దానికి చాలా సాహసం కావాలి. భగవద్గీతలో ఆ జగద్గురువు మనకు అందించినటువంటి ఫార్ములా. మీరు చేసి చూడండి దాన్ని.

*"రాత్రినిద్రపోతున్నప్పుడు కనక మీరు నవ్యంగా ఏదైనా ఒక ప్రోబ్లమ్ గురించి కాని, విషయం గురించి కాని ఆలోచిస్తే ఖచ్చితంగా ఆ ప్రోబ్లమ్ నివారణ అవుతుంది"*

నేను ప్రేమ గురించి చెప్పానే అలా ఆలోచించాలి మీరు. భగవంతుడా ఈ ప్రోబ్లమ్ సాల్వ్ అయిపోవాలి అంటే కుదర్దు. కేన్సర్ గురించి రీసెర్చ్ చేస్తోన్నటువంటి సైంటిస్ట్ కేన్సర్‌కి మందు కావాలి, కేన్సర్‌కి మందు కావాలి, కేన్సర్‌కి మందు కావాలి, కేన్సర్‌కి మందు కావాలి అంటూ జపం చేస్తూ కూర్చుంటే రాదు. కేన్సర్‌కి మందు కావాలి అనుకుంటూ దానికి కావలసినటువంటి స్టడీ చేస్తాడు. అలాగే మీకు ఏదైనా ఒక ప్రోబ్లమ్ ఉంటే, రాత్రి కనక దాని గురించి ఆలోచిస్తూ, ఆలోచిస్తూ, ఆలోచించడం అంటే అర్థం ఏంటి? నాకే బాధుంది, నాకే బాధ ఉంది, నాకే బాధ ఉంది, నాకే బాధ ఉంది... ఇది ఆలోచన కాదు. దాన్ని వర్రీ అంటాం, వ్యధ అంటాం. అంటే బాధలో, వ్యధలో, వర్రీలో మీ ఆలోచన ఫలితాలు ఇచ్చేటటువంటి డైరెక్షన్‌లో ఉండదు. అలా ఆలోచించకుండా, కన్‌స్ట్రక్టివ్ వేలో (నిర్మాణాత్మక దిశలో) ఈ బాధలు తీర్చు కోవటానికి ఏమి చెయ్యాలి అని ఆలోచించండి మీరు. ఆలోచించి పడుకోండి. ఒక రెండు మూడు నెలలు అది చేయ గలుగుతే ఖచ్చితంగా ఆ ఫలితాలు మనకి వస్తాయి. నిద్రపోతోన్నప్పుడు జన్మ యొక్క అంతము అయినప్పుడు "అంతః కాలేచ..." లాస్ట్ మినిట్స్ ఆఫ్ కాన్షస్‌నెస్‌లో (చేతనత్వము యొక్క చివరి క్షణాలలో) మీరు దేని గురించి అయితే ఆలోచిస్తూ ఉంటారో దానికే మీరు వెళతారు. ఆ పరిస్థితులే మీ నిత్య జీవితంలో వస్తాయి. జాగ్రత్తగా అర్థం చేసుకోండి. సంధి అంటే అది.

### సంధికాలాన్ని ఉపయోగించుకుంటున్న శాస్త్రవేత్తలు

మరి నిద్రపోయే ముందు ఉండే ఆ సంధికాలంలో ఎలాటి పరిస్థితుల గురించి ఆలోచించుకోవాలి? ప్రక్కవాడికి ప్రమోషన్ రాకూడదు, నాకే ప్రమోషన్ రావాలి, ప్రక్క అమ్మాయికంటే నాకే ఎక్కువ మార్కులు రావాలి అంటే జరగదు. ఎందుకంటే అది ప్రకృతికి విరుద్ధం కనక. ఇందాక అందుకే ప్రేమ మీద ధ్యానం గురించి నేను మీకు అంత వివరంగా చెప్పాన్నేను. ప్రకృతి యొక్క ధర్మాన్ని మీరు అధిగమించలేరు. ప్రకృతి యొక్క ధర్మాన్ని అర్థంచేసుకుంటూ, మీ కున్నటువంటి ప్రోబ్లమ్‌ని ప్రకృతి యొక్క శక్తి ఎలాగ దాన్ని సవరించగలదో దాని చేతిలోకి రాత్రి మీరు కనక పెట్టేయగలుగుతే, దాన్నే స్లీప్ ఓవర్ ఇట్ (సమస్యపై నిద్రపోవటం) అని సైకాలజిస్ట్ చెప్తూ ఉంటారు.

సైన్సు మొత్తము గూడా నిద్రలోనే లభించింది. ఒక కెమిస్ట్రీ లెక్చరర్‌గా నేను అథారిటీగా చెప్తున్నాను, సైన్సులో జరిగినటువంటి ప్రతి డిస్కవరీ కూడ నిద్ర స్థితిలోనే వచ్చింది. ఆలోచిస్తూ, ఆలోచిస్తూ, రీసెర్చ్ చేస్తూ, రాత్రింపగళ్ళు ప్రయోగశాలలో వాళ్ళు కాలాన్ని గడుపుతూ అలసిపోయి, సొలసిపోయి ఆ సమస్యకు నివారణ దొరకక పడుకుంటే వాళ్ళకి స్వప్నములో ఆ సమస్య యొక్క నివారణ దొరికింది. అందరి సైంటిస్ట్‌ల యొక్క జీవిత చరిత్రలు మీరు చదవండి. నేను చదివాను. ఒక సైంటిస్ట్‌గా నేను గ్యారంటీగా చెప్తున్నాను. ప్రతీ సైంటిస్ట్‌కి వాడికి వచ్చినటువంటి ఆ సత్ఫలితము స్వప్నములోనే వచ్చింది. ఎంచేత. ప్రకృతిలో దీనికి జవాబు లేదు.

ఎడిసన్‌కి ఫిలమెంట్ ఏం పెట్టాలో తెలీదు. వాడు ప్రయోగాలు చేస్తూ కుర్చున్నాడు. కొన్ని వందల ప్రయోగాలు చేశాడు. ఒకసారి ప్రయోగం చేస్తూ నిద్రపోయాడు. నిద్రపోయింతర్వాత కళ్ళు తెరవగానే అతని కోటు బొత్తాం ఉంటుంది కదా! ఆ బొత్తాం మీద నుంచి ఒక దారపు పోగు గాలికి ఎగురుతూ కనిపించింది. ఇది నేను ఎప్పుడూ పెట్టలేదే అని పెట్టాడు. ఫస్ట్ టైమ్ ఎలక్ట్రిక్ బల్బ్ దానితో తయారయింది. ఒక దారపు పోగుని అక్కడ ఫిలమెంట్‌గా పెట్టొచ్చు అని మామూలుగా మనకి ఆలోచన రాదు. అలాగే అనేక ఆలోచనలు మీరు ఆలోచించుకోండి. ప్రతీ సైంటిఫిక్ డిస్కవరీ వెనకాతల గూడా క్రమతో కూడినటువంటి ఆలోచనావిధానము ఉన్నది. కానీ ఆ ఆలోచన ఎప్పుడు చెయ్యాలి? డే టైమ్‌లో కాదు. డే టైమ్‌లో వాడు ప్రయోగాలు చేస్తూ ఉంటాడు, అలసిపోతాడు. అలసిపోయాక సంధికాలంలో దానిగురించి ఆలోచిస్తాడు. అప్పుడు ప్రయోగాలు చెయ్యడు. దాని గురించి వాడు ఏ విధమైనటువంటి భౌతికమైనటువంటి ప్రయోగాలు చెయ్యడు. ఏం చేస్తాడు? ఆ సంధికాలంలో దాని గురించి ఆలోచిస్తూ ఉంటాడు. ఆ--లోచన. లోచన అంటే కళ్ళు. విజన్. దాని యొక్క ఆలోచన.

### ఈ 18 నెలల యుగసంధి కాలాన్ని ఉపయోగించుకోండి

ఇంత ధ్వంసకరమైనటువంటి, నాశనం వేపు తీసుకువెళ్ళేటటువంటి డిస్ట్రక్టివ్ పరిస్థితులు ఉన్నప్పుడు, ఎటువంటి పరిస్థితులు ఉన్నాయో ఆ పరిస్థితుల గురించి ఆర్తితో ఆలోచించి మనం ఏం చేయగలగాలి? మన చేతిలో ఏం ఉంది?

మీ చేతిలో ఉంది, ఏ చేతిలో ఆ చేతనత్వం యొక్క చేతిలో ఉంది. దాని గురించి ఈ యుగసంధి కాలములో ఆలోచించండి. మానవజాతికి ఈ యుగసంధి కాలము ఇంకొక్క రెండేళ్ళే ఉంది అని చెప్తున్నారు. మనకి ఇండివిడ్యువల్‌గా ఎలాగవుతే ప్రతీరోజూ రాత్రి, పగలు అవుతుందో, దేహో రాత్రో విదో జనాః దేవ సంవత్సరాలు, మానవ సంవత్సరాలు అలా రకరకాలుగా చెప్తుకుంటూ ఉంటాము. ఆ లెక్కలు వాళ్ళు ఎలా కట్టారు, ఏ విధంగా చేశారు అనేదానికి ఇప్పుడు మన దగ్గర టైమూ లేదు. దాని గురించి ఇప్పుడు మనం వర్రీ గూడ కావక్కరలేదు.

సైంటిఫిక్ రీసెర్చ్‌లో ఈ మందు మలేరియాకు పనిచేస్తుంది అని వాళ్ళు ఓ 50 యేళ్ళు రీసెర్చి చేసి ఇచ్చాక, అసలు మీరు మందు పేరు గూడా చదవరు. డాక్టర్ చెప్పాడు, వేసేసుకుంటారు. అలాగే ఈ మొత్తము మానవజాతి ఒక యుగసంధి కాలములో ఉంది. సమానముగా ఉపయోగించుకోగలుగుతే ఈ యుగసంధి కాలాన్ని మనము ఒక మంచి కాలం చేసుకు మార్చగలము. మీరు ఉపయోగించుకోలేదు, మీరేమీ కంగారుపడకండి. ప్రపంచం ఇలాగే ఉంటుంది, మీరూ ఇలాగే ఉంటారు. తేడా అంతే. పరీక్షలు ముందు కుర్రాడు చదువుకోకపోతే కొంపలేం అంటుకుపోవు. మార్చి - సెప్టెంబర్, మార్చి - సెప్టెంబర్ ఉండనే ఉందిగ! ఏమీ అవదు. కానీ పరీక్ష రోజుల్లో చదువుకోకపోతే ఆ కుర్రాణ్ణి మనం మూర్ఖుడు అని ఎలా అంటామో ఈ యుగసంధి కాలాన్ని ఉపయోగించుకోలేకపోతే మనని అలాగే అంటారు.

## ఇది యుగసంధి కాలం అని ఎలా గుర్తిస్తాం?

సోకాల్డ్ ఇంటెలెక్చువల్స్ మానవజాతి మొత్తము ఒక చేంజ్ ఆఫ్ కాన్షస్‌నెస్ వేపుకు వెళుతోంది అంటే మనం దాన్ని ఉపయోగించుకోలేకపోతే? చేంజ్ ఆఫ్ కాన్షస్‌నెస్ ఉందో లేదో మనకి ఎలా తెలుస్తుంది? యుగం మారుతోందో లేదో మనకి ఎలా తెలుస్తుంది? మనకు నిద్ర వస్తోందని ఎలా తెలుస్తోంది? నిద్ర వస్తోంది కనక, మనకి నిద్ర వస్తోందని ఎలా తెలుస్తుంది అని ప్రశ్నించం కదా! కాని యుగసంధిలో ఉన్నామా అని మనం ఎందుకు ప్రశ్నించం అంటే నేను ఇందాక చెప్పానే మనం స్వకేంద్రితమయిపోయాం. మనము కేవలము మన గురించి మాత్రమే ఆలోచిస్తున్నాం తప్ప ఇతరుల గురించి మనం ఆలోచించడం లేదు. కొంచెం కళ్ళు తెరచి బయటచూస్తే కమ్యూనికేషన్స్‌లో ఎంత విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయో చూడండి.

## సర్వజ్ఞత్వము

కమ్యూనికేషన్స్! ప్రపంచం అంతటా గూడ ఏ క్షణంలో ఏం జరుగుతోందో ఎందుకు తెలుస్తోంది? ప్రకృతి ఎందుకు మనకి క్షణక్షణము ప్రపంచంలో ఉన్నటువంటి, చుట్టూరా ఉన్నటువంటి వార్తలు అందిస్తోంది? వై? ఎందుకు మీకు ఈ వార్తలు? అమెరికాలో ఏమైందో మీకు తెలియకపోతే ఏంటట? రష్యాలో ఏమైందో మీకు తెలీకపోతే ఏంటట? సద్దాం హుస్సేన్ ఏదో చేయబోతున్నాడు, మీకు తెలీకపోతే ఏంటట? ఎందుకు ఈ న్యూస్ పేపర్లు? యుగసంధి కనక. ప్రపంచంలో ఉన్నటువంటి మానవజాతి మొత్తానికి చేంజ్ ఆఫ్ కాన్షస్‌నెస్ వచ్చేటటువంటి టైమ్‌లో ఎప్పుడు, ఏ క్షణంలో ఏం జరుగుతోందో తెలుస్తే, మనం కనక సవ్యంగా ఆలోచించడం నేర్చుకోగలుగుతే ఈ ప్రపంచాన్ని మార్చేయవచ్చు. ఆలోచించడం నేర్చుకోగలుగుతే! ప్రకృతి ఫీడ్‌బేక్ ఇస్తోంది.

## సర్వవ్యాపకత్వము

మీ యింట్లో టెస్ట్ మేచ్ జరుగుతోంది ఈనాడు. అక్కడ కూర్చున్న వాళ్ళ కంటే గూడ మీరు చాలా బాగా చూడవచ్చు. షార్జా వెళ్ళి, స్టేడియంలోకి వెళ్ళి అక్కడ చుట్టూరా కూర్చొని చూస్తున్నవాళ్ళందరికంటే గూడ మీరు టీ.వీ. లో చాలా బాగా చూడవచ్చు. రీప్లేలో గూడ చూడవచ్చు. ముందుకి వెనక్కి గూడ వెళ్ళవచ్చు మీరు, నిర్ణయాలు తీసుకోవచ్చు. మరి అనంతమైనటువంటి జ్ఞానము ప్రకృతి మీకు ఎందుకు అందిస్తోంది? ఎక్కడో ఉన్నారు మీరు. పేజర్సు వచ్చాయి. కమ్యూనికేషన్స్ వచ్చాయి. దేన్ని కమ్యూనికేట్ చేసుకుంటున్నారు మీరు? ఏ విషయాన్ని కమ్యూనికేట్ చేసుకోవటానికి ఆ ఇన్‌స్ట్రుమెంట్స్ ఆవిష్కరింపబడ్డాయి? **మనం కనక కొంచెం "స్వ" కేంద్రితమైనటువంటి ఆలోచనలు ప్రక్కనపెట్టి ఆలోచిస్తే** ఆ సర్వవ్యాపకత్వం వచ్చేసింది. సర్వజ్ఞత్వం వచ్చేసింది. కాని మనకున్నటువంటి వ్యక్తిగతమైనటువంటి బాధలనే ఆలోచిస్తున్నాం తప్ప, ఆ బాహ్య ప్రపంచంలో వచ్చేడటువంటి మార్పుల్ని మనం గమనించుకోవటం లేదు. ఈ రోజు నుంచి మనం దాని మీద ఆలోచిద్దాం.

## చిరస్థాయిగా నిలిచిన మహానుభావులు పాటించిన ధర్మము

రెండవది, మన జీవితాలను ఒక సక్రమమైనటువంటి పద్ధతిలో నడిపించేడటువంటి విధానాన్ని మనం ధర్మము



అంటాం. హిందూ ధర్మము, ముస్లిం ధర్మము, క్రిస్టియన్ ధర్మము అని రకరకాల ధర్మాల గురించి మనం మాట్లాడుకుంటాం. కానీ ఈ రకరకాలైనటువంటి ధర్మాలు మనల్ని ఎటువైపు తీసుకెళ్తున్నాయి? చదువు రానటువంటి, నేను ఎప్పుడూ గూడ కాయితాన్ని, పెన్నుని ముట్టుకోలేదు అని ధైర్యంగా డిక్లేర్ చేశాడు ఒక కబీర్‌దాసు. నిరక్షర కుక్షి అంటామే! అతణ్ణి గురించి ఈనాడు మనం మాట్లాడుకుంటున్నాం. కబీర్‌దాస్ కాలంలోనే కొంతమంది కోటీశ్వరులు ఉండి ఉండవచ్చు. కబీర్ దాస్ కాలంలోనే కాశీ నరేశ మొ॥ కొంత మంది రాజాధిరాజులు ఉన్నారు. వీళ్ళ పేర్లు గూడ మనకు తెలీవు. కానీ కబీర్ దాస్ పేరు మనకు ఎందువల్ల గుర్తుంటోంది? ఆయన ఏ ధర్మాన్ని పాటించాడు?

క్రైస్ట్. ఆ వ్యక్తి శరీరం విడిచి సుమారు 2000 సంవత్సరాలు అవుతోంది. ప్రపంచం అంతటా గూడ ఆ వ్యక్తి గురించి ఇప్పటికీ చెప్పుకుంటున్నారు. అతనేం చెప్పాడు, అది రైటా, తప్పా అనేదాని గురించి నేను మాట్లాడటం లేదు. కానీ క్రైస్ట్ తర్వాత అనేక మంది శక్తిమంతులు, అనేక మంది రాజులు. అనేక మంది డబ్బున్నవాళ్ళు, అనేక మంది కోటీశ్వరులు వచ్చినా వాళ్ళ పేర్లేం గుర్తులేవు మనకి. గుర్తున్నా ఆ వ్యక్తికి ఇచ్చేటటువంటి ఆదరం మనం ఇవ్వటం లేదు. ఏం చేశాడు ఆ క్రైస్ట్? ఏం చదువు కున్నాడు? ఒక వడ్రంగి వాడి కొడుకు. అంతేగా?

వివేకానంద, అద్భుతమైనటువంటి మేధావి. చాలా అద్భుతమైనటువంటి మేధావి. ఆయన లిటరేచర్ (సాహిత్యం) చదివిన వాళ్ళకు తెలుసు ఆయనెంత మేధావో. ఆ వ్యక్తి ఒక చదువురాని వ్యక్తికి దాసోహం అన్నాడు, రామకృష్ణ పరమహంసకి. రామకృష్ణ పరమహంస ఏమీ చదువుకోలేదు. మాట్లాడ్డంగూడా అతనికి పెద్దగా రాదు. అతనితో వాదించటానికి ఒక ప్రకాండ పండితుడు వస్తే ఆయన కూర్చుని హ్రీం అని అర్చాడట అంతే, ఆ ప్రకాండ పండితుడు లొంగిపోయాడు. ఆ రామకృష్ణ పరమహంస ఏ ధర్మాన్ని పాటించాడు? మరి మీరు ఆ ధర్మాన్ని పాటించలేరా?

## చావు మీద అధిపత్యం కలిగిన 300 మంది ఆంధ్ర యోగి పుంగవులు

ఒక వ్యక్తి గురించి కాదు కదా మనం మాట్లాడుకుంటున్నాం. మన ఆంధ్రప్రదేశ్‌లోనే 300 మందికి పైగా చావు మీద ఆధిపత్యం కలిగినటువంటి యోగి పుంగవులు ఉన్నారు. సుమారు 12వ శతాబ్దం నుంచి కనక మనం లెక్క చూసుకుంటే మనకు తెలుసున్న వాళ్ళు, పుస్తకాల్లో వచ్చినటువంటి పేర్ల ప్రకారమే సుమారు 300 మంది ఉన్నారు. అలా కాకుండా ఇంకెంత మంది యోగి పుంగవులు ఉన్నారో? కొంతమందికి ఆ పేరు వస్తుంది, కొంతమందికి రాదు.

షిర్డీ సాయి మాత్రమే చచ్చిపోయిన వాళ్ళను బ్రతికించలేదు. రామకృష్ణ పరమహంస మాత్రమే శరీరం మీద అద్భుతమైనటువంటి కంట్రోల్‌ని ప్రదర్శించలేదు. అనేక మంది యోగులు అవి చేశారు. గుంటూర్‌లో మస్తాన్ దర్గా అని ఉంది. దానివేపు చూస్తే ఎంతో బాధ పడతాను నేను. ఇక్కడే ఉండి మాట్లాడుతూ ఉండేవాడు, కడప దగ్గర ఇంకొక యోగి ఉంటే ఆ యోగి దగ్గరకు వెళ్ళి భోంచేసి వచ్చేవాడు. ఆయన మన కాలం వాడే. ఎప్పటి కాలం గురించో నేనేం మాట్లాట్టం లేదు. మన కాలం వాడే, అంటే ఓ 50 సంవత్సరాల క్రిందటి వాడు. కడపలో పీరోజా ఏదో పేరు నాకు గుర్తురావటం లేదు. ఆయన నల్లమస్తాన్ భోజనానికి వస్తాడని అక్కడున్న వాళ్ళకి చెప్పి, పీట వేసి వడ్డించేవాడు. నల్లమస్తాన్ అక్కడికి వెళ్ళి భోంచేస్తూ అక్కడ కబుర్లు చెప్తూ ఉండేవాడు, ఇక్కడ (గుంటూరులో) మళ్ళీ మనుష్యులతో మాట్లాడుతూ ఉండేవాడు. మనం చేయలేమా అవి? మనకు సాధ్యం కాదా? ఏం బేక్‌గ్రౌండ్ ఉంది వీళ్ళందరికి? చదువు, సంస్కారము, పాండిత్యము ఆధ్యాత్మిక జగత్తులో అక్కర్లేదు. ఉంటే మంచిదే. ఉంటే మనకి మనం పుంజుకోవటానికి పనికొస్తుంది. నిరాశ చెందకుండా, ఇదిగో ఈ కారణాల వల్ల మనము ఆ స్థితికి వెళ్ళలేకపోయాము అనుకొని పుంజుకోవటానికి పనికొస్తుంది అంతే.

## ఆధ్యాత్మిక లక్ష్యం వైపు ఉపాసనా పద్ధతులు తీసుకెళుతున్నాయా?

ధర్మం గురించి మనం మాట్లాడుకుంటున్నప్పుడు, ఏ ధర్మాన్ని (హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మొ॥) పాటించిన వ్యక్తుల్లో అయినా ఆ ఉచ్ఛస్థితికి చేరుకున్న వాళ్ళు మనకి కనిపిస్తారు. ముస్లిం మతంలో కనిపిస్తారు, క్రిస్టియన్ మతంలో కనినిస్తారు, పార్సీ మతంలో కనిపిస్తారు, హిందూ మతంలో కనిపిస్తారు. ప్రతీ మతంలోను ఆ స్థితికి చేరుకున్న వాళ్ళందరిలోనూ గూడా మనకి మూడు లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి.

## సర్వజ్ఞత్వము

అక్కడ అది జరుగుతోంది, ఇక్కడ ఇది జరుగుతోంది. ఇలా జరుగుతోంది, మీరు ఇలా చేసుకోండి అని చెప్తూ ఉంటారు.

## సర్వవ్యాపకత్వము

ఇక్కడా ఉంటారు, ఇంకోచోట కూడా ఉంటారు.

## సర్వసమర్ధత

అవసరం అయితే చచ్చిపోయిన వాళ్ళను కూడా బ్రతికించారు. ఒకళ్ళూ, ఇద్దరూ కాదు. ఇదంతా ఒక మతంలోనే కాదు ఉన్నది, ఇదంతా ఒక ధర్మంలోనే కాదు ఉన్నది, ప్రతీ ధర్మంలోనూ కూడ మనకు ఈ విధమైనటువంటి వ్యక్తులు కనిపిస్తారు. వీళ్ళ జీవితాలను కనక మనం జాగ్రత్తగా అర్థం చేసుకుంటే మనకి ఏం అర్థమవుతుంది? మనకి మనం ధర్మం పేరిట ఎక్కడో తప్పు చేస్తున్నాం.

ధర్మం అనుకుని చెప్పేటటువంటి ఉపాసనా పద్ధతులు, ధర్మం అని చెప్పుకునేటటువంటి యోగ పద్ధతులు, ధర్మం అని చెప్పుకునేటటువంటి అనేక నియమాలు మనని ఆ సర్వజ్ఞత్వం వేపు తీసుకెళ్ళటం లేదు.

మనని ఆ సర్వవ్యాపకత్వం వేపు తీసుకెళ్ళటం లేదు.

మనని ఆ సర్వసమర్థత వేపు తీసుకెళ్ళటం లేదు.

ఎందువల్ల అంటే మనం చేసేటటువంటి సాధనలు మనల్ని అటువేపు తీసుకెళ్ళాలి అనేటటువంటిది మనం గుర్తుంచుకోవటం లేదు. మీరు చేస్తున్నటువంటి ధ్యానము, మీరు చేస్తున్నటువంటి ప్రాణాయామము, మీరు మార్చుకున్నటువంటి ఆహార నియమాలు, మీరు ఏర్పరచుకున్నటువంటి కోడ్ ఆఫ్ కాండక్ట్, ఆచార వ్యవహారాలు మిమ్మల్ని అక్కడకు తీసుకెళ్ళ గలుగుతున్నాయా?

## ఈ రెండేళ్ళల్లో లక్ష్యం వేపు తీసుకెళ్ళే ఆచార వ్యవహారాల్ని తయారు చేసుకోవాలి

లక్ష్యం వేపు వెళుతున్నారా లేదా అన్నది ప్రతీరోజు మీరు చెక్ చేసుకోవచ్చు. ఎమ్.బి.బి.ఎస్. అయిదేళ్ళ కోర్సు. కానీ క్లాసులో జాయిన్ అయిన మొదటి రోజు నుంచీ ఇంతింత సబ్జెక్ట్ కవరయిందని స్టూడెంట్‌కి తెలుస్తూ ఉంటుంది. అంతే తప్ప అయిదో సంవత్సరంనాడు అన్నీ ఒకేసారి కంప్లీట్ అవ్వవు. ప్రతీ రోజు కాలేజీకి వెళ్తాడు, కాలేజీ నుంచి వస్తాడు. ఒక నిర్ణీతమైనటువంటి టైం టేబుల్ ఉంటుంది. ఆ నిర్ణీతమైనటువంటి టైం టేబుల్‌కి అనుకూలంగా చదువుకుంటూ ఉంటాడు. సినిమాలు చూస్తూ ఉంటాడు, సిగరెట్లు తాగుతూ ఉంటాడు, అన్ని పన్లూ వాడు చేస్తూ ఉంటాడు. కానీ ఏ పన్లు చేస్తున్నా, వాడు ఎండాకాలం సెలవుల్లో ఇంటికి వచ్చినప్పుడు సినిమాకు వస్తే, 'ఏం బాబూ, ఏం చేస్తున్నావు?'"అని మనం అడిగితే సినిమా చూస్తున్నాను అనడు. ఏం చెప్తాడు? నేను డాక్టరీ కోర్సు చదువుతున్నాను, నేను ఇంజనీరింగ్ చదువు తున్నాను అంటాడు.

అలాగే మనం మన జీవితాలలో ఆ యోగవిద్యకి, ఆసర్వజ్ఞత్వానికి, ఆ సర్వవ్యాపకత్వానికి, ఆ సర్వసమర్థత వేపుకి అనునిత్యం వెళ్తున్నామా లేదా అంటే మనకు ఏం అర్థమవుతోంది? రామా, రామా, రామా, రామా అంటే చాలదు. ఇంజనీరింగ్ చదువుతోన్నవాడు సినిమా చూస్తాడు. సినిమా చూస్తోన్నప్పటికీ గూడ ఇంజనీరింగ్ స్టూడెంటే. డాక్టరు సినిమాకు వెళ్తాడు. అతనికి పెద్ద ప్రాక్టీస్ ఉంది, టెలిఫోన్ వస్తుంది. టెలిఫోన్ రాకముందు సినిమా చూస్తూ అందులో లీనమై ఉన్నప్పటికీ కూడ అతను డాక్టరే. పిలుపు రాగానే మళ్ళా ఆ డాక్టరీ విద్య బయటి కొస్తుంది. మనలో కూడ ఈచ్ మేన్ ఈజ్ పొటన్షియల్లీ డివైన్.

***మనలో కూడా ప్రతీ వ్యక్తిలో కూడ ఈ సర్వజ్ఞత్వము యొక్క బీజాలు ఉన్నాయి***

***ప్రతీ వ్యక్తిలో కూడ ఈ సర్వవ్యాపకత్వము యొక్క బీజాలు ఉన్నాయి.***

***ప్రతీ వ్యక్తిలో కూడ ఈ సర్వసమర్థత యొక్క బీజాలు ఉన్నాయి.***

ప్రతీ ధర్మము దీని గురించే చెప్తోంది అనేటటువంటి ఒక విశేషమైనటువంటి కోడ్ ఆఫ్ కాండక్ట్ ఈ రెండు సంవత్సరాలలో మనం తయారు చేసుకోవాల్సి ఉంది. ధర్మాల గురించి మనం వెంపర్లాడ వద్దు. మతాల గురించి మనం వెంపర్లాడ వద్దు. ఎక్కడ ఏ విధానమైనా మనల్ని సర్వవ్యాపకత్వం వేపు తీసుకెళ్తుంది అంటే ఓ.కె. ఫాలో ఇట్. (దాన్ని అనుసరించండి). అది ఏదైనా కావచ్చు. సర్వసమర్థత వైపు తీసుకెళ్తుంది, ఆ సాధనని మనం ఫాలో చేద్దాం.

## శరీరాన్నే భగవంతుని దేవాలయంగా మార్చండి

ఎక్కడ నుంచి ఏం చేస్తే అడుగడుగునా మనకు ఈ ధర్మము తెలుస్తుంది అంటే ఒక్క విషయాన్ని మనం మర్చిపోయాం. దేహో దేవాలయ ప్రోక్తః జీవ భూత సనాతనః అది మర్చిపోయాం మనం. అన్ని సాధనలు చేస్తాం, అన్నీ చేస్తాం కాని ఆ దేవత్వము, **ఆ దేవాలయము మన శరీరమే. మన శరీరంలో ఆ దేవాలయం యొక్క వాతావరణం ఉండాలి.** మన శరీరము ఆ



భగవంతుని యొక్క, ఆ దివ్యత్వము యొక్క దేవాలయంగా మారాలి అనేది మర్చిపోయాం. అడుగు అడుగునా ప్రతీ రోజూ మనం అది గుర్తు చేసుకుంటాం. ఏ పని చేస్తున్నా పరవాలేదు. కబీరు దాసు బట్టలు అల్లేవాడు.

పాల్ బ్రంటన్ అనేటటువంటి యోగి, రమణ మహర్షిని మనకు అందించినటువంటి యోగి. ఎంత సిగ్గుచేటో చూడండి అసలు. పాల్ బ్రంటన్ ఒక జర్నలిస్ట్. లండన్‌లో ఉన్నటువంటి ఒక పబ్లిషరు భారతీయ యోగుల గురించి ఒక పుస్తకం వ్రాయాలి అని అతనికి ఖర్చులిచ్చి భారతదేశం పంపిస్తాడు. అతను భారతదేశం వచ్చి అనేక మంది యోగులను, వాళ్ళను కలసి చివరకి చిత్ర విచిత్ర పరిస్థితుల్లో రమణ మహర్షి దగ్గర ఆగుతాడు. ఆగిపోయాక అతను రమణ మహర్షి గురించి చెబితేనే మనకు తెలిసింది. లేకపోతే రమణ మహర్షి ఎవరో మనకు తెలిసేది కాదు. బ్రౌన్ దొర లేకపోతే వేమన ఎవరో, పోతన ఎవరో మనకు తెలిసేది కాదు. అద్భుతమైనటువంటి వ్యక్తులం మనం. నిస్సంగులం అన్నమాట. మనకి ఏ బాధలేదు. ఇంకోడు ఎవడో మనగురించి చెప్తే ఆహా! అనుకుని పడుకుంటాం. అలాంటి మూఢత్వాన్ని వదలి, నిద్రమత్తును వదలండి.

## బ్లాక్ అండ్ వైట్ టీ.వీ. ని కలర్ టీ.వీ. గా మార్చండి

శరీరంలో నిబిడీకృతమైనటువంటి శక్తుల్ని బయటకి ఎలా తియ్యాలి? దేహో దేవాలయ ప్రోక్తః అదే ధర్మము మనము పాటిద్దాం. అలాంటి వ్యక్తుల దగ్గరికి మీకు ఏవైనా బాధలు ఉంటే అందరూ వెళ్తున్నారు. ఉరుసు జరుగుతూ ఉంటుంది. మనలో చాలా మంది భారతీయులే వెళ్తూ ఉంటారు దర్గా దగ్గరికి. ఎందుకు? అక్కడ శక్తి ఉంది కనక. కొన్ని దేవాలయాలు విపరీతంగా పనిచేస్తూ ఉంటాయి. తిరుపతి దేవాలయాన్ని చూస్తూ ఉంటే మనకే ఆశ్చర్యం వేస్తుంది, అసలు ఆ శక్తి ఎలాంటిదో ఇన్ని కోట్ల, లక్షల మందిని ఆకర్షిస్తోందని. ఆ జన సందోహమే సందోహం! మొన్న నేను వెళ్ళివచ్చాను. సర్వదర్శనం క్యూలో బయటకు రావటానికి 28 గంటలు పట్టింది. మీకు ఎందుకు ఆ ఓపిక వస్తోంది, 28 గంటలు మీరు ఎందుకు నుంచోగలుగుతున్నారు? వంద రూపాయల టిక్కెట్టు కొనుక్కొని మేము 4 గంటల్లో బయటకి వస్తాం మాష్టారు అన్నా, వంద రూపాయలు టిక్కెట్ కొనుకున్నా 4 గంటలు పట్టింది కదా! ఏంటి అక్కడ ఉన్న ఆకర్షణ? రాయిముక్కే కదా! దాని గురించి ఆలోచించండి.

మతాల గురించి ఆలోచించకండి. ధర్మాల గురించి ఆలోచించకండి. ఏం ఆలోచించాలి? మన శరీరంలో ఆరు శక్తి కేంద్రాలు ఉన్నాయి. ఆ శక్తి కేంద్రాలు పనిచేస్తేనే మీరు బాహ్యజగత్తులో ఉన్నటువంటి ఆ సర్వాంతర్యామితో సంబంధం ఏర్పరచుకోగలరు. లేకపోతే ఏర్పరచుకోలేరు. మీ దగ్గర బ్లాక్ అండ్ వైట్ టీ.వీ ఉందనుకోండి. ప్రోగ్రామ్ కలర్‌లోనే వస్తున్నప్పటికి మీకు మాత్రం బ్లాక్ అండ్ వైట్ గానే కనిపిస్తుంది. కలర్ ప్రోగ్రామ్ మీరు చూడాలి అనుకుంటే ఏం చెయ్యాలి? మీరు చేయగలిగింది ఏమీ లేదు, బ్లాక్ అండ్ వైట్ టీ.వీ. ని కలర్ టీ.వీ.గా మార్చేసుకోవాలి.

## ఈ రెండేళ్ళల్లో రాబోతున్న వైజ్ఞానిక ఆధ్యాత్మికత

ప్రస్తుతానికి మనం కూడ మన శరీరాలలో ఉన్నటువంటి 5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలను పూర్తిగా ఉపయోగించుకోవటం ఎలా అనేదాని మీద కాన్సన్‌ట్రేట్ చేస్తే మీరు ఏ ధర్మాన్ని అయినా పాటించండి. ధర్మంలో ఏం లేదు. **మీలో ఉన్నటువంటి ఆ 5 ఇంద్రియాల యొక్క శక్తులు మీరు పూర్తిగా ఉపయోగించుకోగలుగుతే, ఈ 5 ఇంద్రియాల యొక్క శక్తుల్ని అధిగమించి ఉన్నటువంటి మనస్సుయొక్క శక్తిని ప్రేమతత్వంతో నింపుకోగలుగుతే అది నిజమైనటువంటి ధర్మము. ఆ ధర్మము మాత్రమే ధర్మము.** మిగతావన్నీ ధర్మాలు కాదు, నటన. నటించదల్చుకున్నారా లేకపోతే మీరు నిజంగా ఈ విధానానికి వచ్చి మీలో ఉన్నటువంటి ఆ సర్వజ్ఞత్వాన్ని, మీలో ఉన్నటువంటి ఆ సర్వవ్యాపకత్వాన్ని, మీలో ఉన్నటువంటి ఆ సర్వసమర్థతని పెంచుకుంటారా? ఆ సైంటిఫిక్ ఎనాలసిస్ ఈ రాబోయే రెండు సంవత్సరాలలో రాబోతోంది. ఈ మతాలు మనిషిని ఎక్కడికీ తీసుకెళ్ళటం లేదు. వివేకానంద ధర్మం పేరిట ప్రవహించిన నెత్తురు ప్రపంచ యుద్ధాలలో జరిగిన రక్తపాతంకంటే 6 రెట్లు ఎక్కువ అని చెప్పాడు. వివేకానంద తర్వాత ధర్మం పేరిట ఎన్ని యుద్ధాలు జరిగాయో, ఇప్పటికి అది ఎన్ని వేల రెట్లు ఎక్కువైపోయిందో మనకి తెలీదు. ఇదా ధర్మము?

## శరీరంలోని శక్తులను జాగృతం చేసేదే అసలైన ధర్మము

అంత సులభంగా మీకు సర్వజ్ఞత్వం వచ్చేస్తుందా? అంత సులభంగా మీరు యోగులు అయిపోతారా? ఆ యోగ సాధన చేస్తోన్నటువంటి వాళ్ళు ఎంత కష్టపడ్డారు? ఎందుకు మనం కొంచెం ఆలోచించం? దానికి కావలసినటువంటి స్టెప్ బై స్టెప్ డెవలప్‌మెంట్, మళ్ళీ అందరికీ ఒకే విద్య పనికిరాదు. అందరూ ఒకే విధంగా డెవలప్ కాలేరు. ఆ విధమైనటువంటి ధర్మము, శరీరంలో ఉన్నటువంటి శక్తులను, శరీరంలో ఉన్నటువంటి గ్రంధులను, శరీరంలో ఉన్నటువంటి చక్రాలను జాగృతం చేసే ధర్మానికి మీరు ఏదైనా పేరు పెట్టు కొండి. కాని అక్కడ చెప్పవలసింది ఏమిటి అంటే మీకు 5 ఇంద్రియాలు

ఉన్నాయి. ముక్కును మీరు ఉపయోగించుకోగలుగుతే దివ్యగంధం వస్తుంది. కళ్ళను ఉపయోగించుకుంటే దివ్యదర్శనం వస్తుంది. చెవులను ఉపయోగించుకుంటే దివ్యశ్రవణం వస్తుంది. భగవద్గీత, ఏకాదశోధ్యాయాన్ని ఇవాళ రాత్రి కాస్త నిద్ర ఆపుకొని చదవండి. ఏం చెప్తున్నానో నేను, మీకు అర్థం అవుతుంది. ఈ స్థితికి తీసుకువెళ్ళేదటువంటి ధర్మము మాత్రమే మిగులుతుంది. మిగతా ధర్మాలు ఖచ్చితంగా నిరుపయోగమే. దానికి మీరు ఏ పేరైనా పెట్టుకోండి. ఏం చేస్తోంది మీ హిందూ ధర్మము? ఏం చేస్తోంది ఈ ముస్లిమ్ ధర్మము? ఏమి చేస్తోంది ఈ క్రిస్టియానిటీ? శరీరంలోని శక్తులను జాగృతం చేసుకొనే విషయంలో అవేం చేయటం లేదు. అది అర్థం చేసుకోండి. మీరు అది చేయకుండా నేను హిందువుని, నేను క్రిస్టియన్‌ని, నేను పార్శీని, మీరు ఏం అవుతే ఏం లాభం? మీరు ఆధ్యాత్మిక విద్యార్థులు కారు. మీరు ఆధ్యాత్మిక విద్యార్థులే అవుతే ఈ విధమైనటువంటి కలహాలు ఉండవు.

## లక్ష్యాన్ని అర్థం చేసుకుని ఏ విధానంలో అయినా ముందుకు వెళ్ళండి

మీకు ఏ విధానం బాగా ఉపయోగిస్తే ఆ విధానాన్నే ఫాలో అవ్వండి. "మాష్టారు! ధ్యానం మార్చకూడదా, గురువును మార్చకూడదా, నేను ఒక ధ్యానం ఒకళ్ళ దగ్గర తీసుకున్నాను, మరి రెండవ రకమైనటువంటి ధ్యానం చేయవచ్చా!" అని నన్ను చాలా మంది అడుగుతూ ఉంటారు. నాకు ఆ ప్రశ్న వింటే చాలా బాధేస్తుంది. నిద్రపోవాలి. మాయింట్లో నాకు ఒక రకంగా పడుకోవడం ఇష్టం. నాకు ఏది అనుకూలమో దానికి తగ్గట్టుగా దోమ తెర కట్టుకోవడం, తలగడా పెట్టుకోవడం, తలగడా మళ్ళీ ఎత్తుగా ఉండటం కోసం మళ్ళీ దాన్ని మడతపెట్టడంలాంటివి రకరకాలుగా చేసి పడుకుంటాను. స్టేషన్ కెళ్ళాను, ఎక్కడ పడుకుంటాను? ఏ.సి. రూమ్ తీసుకున్నాను, ఎక్కడ పడుకుంటాను? స్నేహితుల ఇంటికొచ్చాను. మా రామకృష్ణ మాష్టారు వచ్చారని వాళ్ళు ఏదో కొంచెం స్పెషల్ ట్రీట్‌మెంట్ యిచ్చారు అనుకుందాం. పడుకున్నాను. ఎన్నిరకాలుగా నేను పడుకున్నాను? పడుకున్న తరవాత ఈ తలగడాలు ఉంటాయా, ఈ ఏ.సీ.లు ఉంటాయా? ధ్యానస్థితికి మీరు ఏ ధ్యానాన్ని అయినా ఉపయోగించుకోండి. కావాలంటే 365 రోజులు 365 రకాల ధ్యానాల్ని ఉపయోగించుకోండి మీరు. ఎవరు వద్దన్నారు? ధ్యానస్థితికి వెళ్ళండి. ధ్యానస్థితికి వెళితే ఇవేవీ అక్కర్లేదు. అవి ధ్యానస్థితికి వెళ్ళటానికి మాత్రమే. ఆకలికి ఇవాళ ఇది తిన్నాను, రేపు ఇంకోటి తింటాను. ధ్యానం ఎందుకు మార్చుకోకూడదు? "మార్చుకోకూడదు మాష్టారు" ధ్యానం అంటే ఏంటో తెలిసిని వాళ్ళు మీ బుర్రలో వేసినటువంటి విషబీజాలు అవి.

ధ్యానానికి ఏ పద్ధతినయినా మీరు ఉపయోగించుకోవచ్చు. విజ్ఞాన భైరవతంత్రంలో 112 రకాల పద్ధతులున్నాయి, 113వ రకమైనటువంటి పద్ధతి మానవజాతికి ఉండదు అని శివుడు చాలా స్పష్టంగా చెప్పాడు. ఆ 112 రకాలు మీరు ఉపయోగించుకోండి. అందులో దేవుడు గురించి మాట్లాడడు, ధర్మాల గురించి మాట్లాడడు, అవతార పురుషుడు గురించి మాట్లాడడు. విజ్ఞాన భైరవతంత్రంలో కేవలం మీ శరీరం గురించి మాట్లాడతాడు. మనం ఇప్పుడు ఎలాగవుతే ఏనాటమీ గురించి చదువుకుంటున్నామో అదేవిధంగా విజ్ఞాన భైరవ తంత్రంలో మనలో నిబిడీకృతమైనటువంటి ఆ ఆరు చక్రాల గురించి మాట్లాడతాడు. ఆ ఆరు చక్రాలు, ఆ ఆరు శక్తిధారలు ఏమిటి? మీకు ఏ విధమైనటువంటి నాలెడ్జి కావాలన్నా 5 ఇంద్రియాలు+మైండ్ ఉండాలి. మనసుకు ఆ ఇంద్రియాలతో యోగం లేకపోతే ఏం జరిగినా మీరు గమనించరు. మీరు ఏం చేయదల్చుకున్నా గూడ ఈ ఆరే. అలాంటి ధర్మ స్థాపనకు మీరు ఏమైనా సహాయపడగలుగుతే చేయూత అందివ్వండి.

## విశ్వధర్మంగా శరీరంలోని ఆరు శక్తికేంద్రాలను జాగృతం చేసే విధానం

యుగసంధికాలంలో ముందు మీరు గుర్తుంచుకోవలసింది ఏంటి అంటే ఎలాటి మార్పులు కావాలో అది ఆలోచించటం నేర్చుకోండి. ప్రతీరోజు రాత్రి మీరు చేయవలసిన పని అది. రెండవది ఏంటీ అంటే ఒకే ధర్మము. ప్రపంచంలోని ఏ వ్యక్తి అయినా కూడ సక్రమంగా, లయబద్ధంగా, ఆలోచనా బద్ధంగా, శాస్త్రీయంగా ఆలోచించి సాధనలు చేస్తే ప్రతీ వ్యక్తి గూడ ఒక క్రైస్ట్‌గా మారగలడు, ఒక కబీర్‌గా మారగలడు, ఒక పరమహంసగా మారగలడు. మీకు అలా అవ్వాలని ఉంటే ఆ రెండు సంవత్సరాలు చాలా అద్భుతమైన కాలము. సంవత్సరం అంతా అల్లరి చిల్లరగా తిరిగిన ఒక స్టూడెంటు పరీక్షలముందు పుస్తకం తీసి కూర్చున్నాడు. ర్యాంక్ వస్తోన్నటువంటి కుర్రాడి దగ్గరికి వెళ్ళి పరిస్థితిని బట్టి "బాసూ!" లేకపోతే "ఏం గురు! నేను సంవత్సరం అంతా చదవకుండా తిరిగాను, టైమయిపోయింది. నాకు నాలుగు ఇంపార్టెంట్ క్వశ్చన్స్ చెప్పు. రాత్రుళ్ళు నాలుగు క్వశ్చన్స్ మాత్రమే చదవగలను" అన్నాడు. యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంకరు చెప్పాడు. తమాషా ఏంటి, ఆ నాలుగు ప్రశ్నలే పరీక్షలో వచ్చాయి. పాపం ర్యాంకర్ అన్నీ చదివాడు. ఏమవుతుందో మీరు ఊహించగలరు కదా! ఏమవుతుంది? యూనివర్సిటీ ర్యాంకర్ కంటే ఆ నాలుగు ప్రశ్నలు బాగా వ్రాసినవాడికి ఎక్కువ మార్కులు వస్తాయి. ఇన్ని వేల సంవత్సరాలు మీరు ఎలా జీవించినా గాబరా పడక్కర్లేదు. "మాష్టారు! మీరు ఇన్ని సంవత్సరాల బట్టీ సాధనలు చేస్తున్నారు!" ఖచ్చితంగా మీ వెనకనే



ఉంటాను నేను. మీకు ఇంపార్టెంట్ క్వశ్చన్స్ చెప్పేస్తున్నాను కదా! మీరు వాటి మీదే కాన్సన్‌ట్రేట్ చేస్తారు. నేను పిచ్చివాడిలాగ అన్ని పుస్తకాలు చదువుతూ ఉంటాను. చివరకు మీరు ముందు వెళ్ళిపోతారు, నేను వెనక్కి ఉంటాను. ప్రకృతి ధర్మం అది. మనం చేయగలిగేది ఏం ఉంది? ఏ పాయింట్ మీద మీరు కాన్సన్‌ట్రేట్ చెయ్యాలో దాన్ని పట్టుకోండి. ఒకే ధర్మము! మన శరీరంలో ఉన్నటువంటి ఆ 6 శక్తికేంద్రాలను పుష్పింప చేయగలిగేటటువంటి సాధనా విధానాలు పట్టుకోండి.

## సాధనా విధానాల మార్పు కూడ అవసరమే

శరీరంలోని ఆరు శక్తికేంద్రాలను పుష్పింపచేసే సాధనా విధానము ఏదైనా కావచ్చు. ఇదే చెయ్యాలి, అదే చెయ్యాలి అని ఏం లేదు. రోజుకి ఒక రకంగా చెయ్యొచ్చు మీరు. ఓ డాక్టరు దగ్గరికి ఓ భార్య వెళ్ళిందట. "నా భర్తకి మాట నిలకడ లేదు. ఒకసారి చెప్పింది రెండవసారి చెప్పడు" అంది. చాలా సీరియస్ కేసులా ఉందమ్మా, తొందరగా తీసుకురా అన్నాడు. తీసుకొచ్చింది. ఇంతకీ ప్రాబ్లమ్ ఏంటి అన్నాడు. "నాలుగు రోజుల క్రిందట వంకాయ కూర చేశాను, ఎంతో బావుంది అన్నాడు. బావుంది అన్నాడు కదా అని రెండోరోజు వంకాయ కూర చేశాను, బావుంది అన్నాడు. మూడోరోజు వంకాయకూర చేస్తే మాట్లాడలేదు. నాలుగోరోజు చేస్తే కంచం విసిరేశాడు, మనిషికి అస్సలు నిలకడలేదు". మనసు యొక్క లక్షణం అది. ఒకే సాధనా విధానాన్ని మీరు కంటిన్యూ చేయలేరు. నెల నెలా మార్చుకోవాలి మీరు. ఎలా మార్చుకుంటారు, ఏం మార్చుకుంటారు? మళ్ళీ దాన్ని అవగాహనతో మార్చుకోండి. పై స్థాయి సాధనలు చేస్తూ మళ్ళీ క్రిందకి వెళ్ళారనుకోండి. మరి ఎలా తెలుస్తుంది మాష్టారు? అనుభూతి. మీలో మార్పు తీసుకువస్తే అది మీ కంటే పై స్థాయిది. మీరు ఎక్కడున్నారో అక్కడే ఉంటే సి ఏ టి -- కేట్, ఆర్ ఏ టి- -రేట్ లోనే ఉన్నామని అర్థం.

## వసుధైక కుటుంబకం భావనని ఈ రెండేళ్ళలోను సాధించాలి

పైన చెప్పిన ధర్మాన్ని ఆచరణ చేస్తూ ఇంకొక లక్షణాన్ని మనం ఈ రెండు సంవత్సరాలలో సాధించవలసి ఉన్నది. అది వసుధైక కుటుంబకం అనేటటువంటి భావన. ఆ భావన ఇంకా రాలేదు మనకి. ఎల్లలు లేనటువంటి పృథ్వి. రష్యాకి, అమెరికాకి ఇక్కడికి వెళ్ళాలి అంటే పాస్ పోర్ట్ అక్కర్లేదు, వీసా అక్కర్లేదు. మనమందరము కూడ ఈ విశాలమైనటువంటి పృథ్విలో ఒక భాగమే. మరి ఆ ఒక భాగంగా ఇప్పుడు మనం జీవిస్తున్నామా? ఇదివరకు మనం పారిస్ వెళ్ళాలంటే ఎంతో అవస్థపడాల్సి వచ్చేది. ఇప్పుడు అంత అవస్థ లేదుకాని ఇంకా మన ఆలోచనా విధానం ఎలా ఉంది అంటే అనేకరకాల విధానాల పేరిట రాష్ట్రాన్నే మనం విభజిస్తున్నాం. అలాంటిది రాబోయే భవిష్యత్తులో ఉండకూడదు. ఒకే విశ్వము, ఒకే ధర్మము.

## ప్రపంచమంతా ఒకే భాషను రెండేళ్ళలోను అందించాలి

ఈ విషయాన్ని మనం మాట్లాడుకోవాలి అంటే ఒకే భాష ఉండాలి. నేను సోల్ (ఆత్మ) అంటాను; ఒకడు జీవాత్మ అంటాడు, ఒకడు పరమాత్మ అంటాడు, ఒకడు మనసు అంటాడు, ఒకడు ఇంద్రియాలు అంటాడు, ఒకడు కుండలిని అంటాడు, ఒకడు ధ్యానం అంటాడు, ఒకడు సూఫీయిజం అంటాడు. ఏం, అంతా గందరగోళమే! ఆ గందరగోళం లేకుండా సైన్సులో ఏ విధంగా అయితే ఒక భావన మీరు అందచేయటానికి ఒకే శబ్దాన్ని ఉపయోగిస్తామో అదే విధంగా ఆధ్యాత్మిక జగత్తులో కూడ ఒక అనుభూతిని అర్థం అయ్యేటట్టు చెప్పటానికి ఒకే భాషను ఉపయోగించాలి. అనేక మంది యోగులు తమ అనుభూతులను ఏ భాషను ఉపయోగించి చెప్పారో కనక మనం క్రోడీకరించి ప్రపంచానికి అందించగలుగుతే ఒకే భాష వస్తుంది.

## 2000 నాటికి మానవజాతి చరిత్రలో అద్భుతమైన మార్పులు

ప్రపంచమంతా ఒకే కుటుంబము, ఒకే ధర్మము, ఒకే భాష అనేటటువంటి ఆదర్శము ఈ రెండు సంవత్సరాలలో మనం సాధించవచ్చు. ఎందుకు సాధించవచ్చు అంటే యుగసంధి కనక. ప్రొద్దున్న 9 గంటలకి మనం ఒకళ్ళ ఇంటికి వెళతాం, పదిన్నరకి వెళ్ళం. ఎందుకు వెళ్ళం అంటే ఆఫీసుకి వెళ్ళి పోయుంటాడు కనక. ప్రొద్దున్న 7 గంటలకి వెళితే నిద్ర లేస్తాడో, లేవడో అనే డౌట్. 8 గంటలకి వెళితే ఉంటాడు గాని స్నానం చేస్తున్నాడో, ఏం చేస్తున్నాడో? 9 గంటలకు వెళతాం. ఇది మనకి ఎలా తెలుస్తోంది? ఆచారసంహిత, ఆచార వ్యవహారాలు మనకు తెలుసు కనక. అలాగే ఈ విశాల ప్రపంచం యొక్క కాలగర్భంలో కలియుగము, కృతయుగము అని రకరకాల యుగాలు ఉన్నాయి. దాని కాలిక్యులేషన్స్ మనకు అవసరం. అందరూ చెప్పేది ఏంటి అంటే ఏ మంతం యొక్క గొప్ప వ్యక్తులయినా, ఆస్ట్రాలజర్స్ అయినా ఇనక్లూడింగ్ సైంటిస్ట్స్, వాళ్ళందరూ చెప్పేది ఏంటీ అంటే 2000 ఎ.డి. మన మానవజాతి చరిత్రలో అద్భుతమైన మార్పులు తీసుకువస్తుంది. దాని కొరకు మనమందరం కలిసి ప్రయత్నం చేద్దాం. ఆ ప్రయత్నంలో కళ్ళు మూసుకుని వాళ్ళేదో చెప్పారు, వీళ్ళేదో చెప్పారు అని కాకుండా ఒక నిశ్చితమైనటువంటి గమ్యం ఏర్పరచుకొని ప్రయత్నం చేద్దాం అని అడగటానికి ఈ సమావేశాన్ని పెట్టుకున్నాం.

## 100 కోట్ల రామనామ జపము - 10 కోట్ల లిఖిత రామనామము

6-5-98న సింగరకొండలోని జగన్మాతృకా పీఠములో మాష్టారిచే 1999 రామనవమినాటికి 100 కోట్ల రామనామము - 10 కోట్ల లిఖిత రామనామము సేకరించే కార్యక్రమము ప్రారంభించబడినది. ఇందులో భాగంగా మీ మీ ప్రాంతాల్లో ఇప్పటివరకు జరిగిన జపసంఖ్యను పత్రికకు తెలియజేయవలసినదిగా కోరుచున్నము.

20-6-98 నాటికి ఒంగోలు అనుగ్రహపీఠములో . . . . . . . . . . .27,27,988.

## "స్వర్ణ" యుగసైనికులు

ఏప్రిల్, మే. జూన్ నెలల్లో స్వర్ణయుగము పత్రికకు అత్యధిక చందారులను చేర్పించిన మొదటి 12 మంది "స్వర్ణ" యుగసైనికులకు స్వర్ణయుగము తన ప్రత్యేక అభినందనపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

| క్ర.సంఖ్య | పేరు | నివాసము | సంఖ్య |
|---|---|---|---|
| 1 | శ్రీమతి ఎ. శ్యామలాదేవి | విజయవాడ | 26 |
| 2 | శ్రీమతి ఎమ్. సీతామహలక్ష్మి | ఒంగోలు | 12 |
| 3 | శ్రీ జి. పుల్లారావు, శ్రీ సాంబశివరావు | విజయవాడ | 11 |
| 4 | శ్రీమతి ఎమ్. శ్యామల | ఒంగోలు | 9 |
| 5 | శ్రీ వి.ఎల్. సత్యనారాయణ | గోడి | 9 |
| 6 | శ్రీ వి. వెంకటేశులు, కు. మాధురి | అనంతపురం | 9 |
| 7 | కు. టి. భువన | ఒంగోలు | 9 |
| 8 | శ్రీ బి. జానకీనాథ్ (బాబి) | వరంగల్ | 8 |
| 9 | శ్రీ ఐ. అవతారం రాజు | హైదరాబాద్ | 7 |
| 10 | శ్రీ ఎమ్. సత్యనారాయణ మూర్తి | భీమవరం | 7 |
| 11 | శ్రీ జి. శివప్రసాదరావు | గుంటూరు | 7 |
| 12 | శ్రీ జి. మణికుమార్ | రేపల్లే | 7 |


### దంత సుధ

21వ శతాబ్దములో ప్రముఖపాత్ర వహించే కుటీర, లఘుపరిశ్రమలలో భాగంగా M.R.K. ప్రొడక్ట్స్ క్రింద ఈ సంవత్సరం రామనవరాత్రులనుండి అనేక లఘుపరిశ్రమలు ప్రారంభించబడుతున్నాయి.

ఇందులో భాగంగా సంజీవినీ విద్య యంత్రమును ఉపయోగించి రూపొందించిన "దంత సుధ" పళ్ళపొడి ఈ దిగువ అడ్రసు వద్ద లభించును.

శాంపిల్ పాకెట్ వెల : రు. 1-00

అడ్రసు :

వి. వెంకటేశ్వరరావు

ప్రజ్ఞా విద్యా నికేతన్, నంబూరు, గుంటూరు జిల్లా



### ఋషి దర్శనము

ఋతుంభరా ప్రజ్ఞావతరణ మాసపత్రిక



మాష్టారు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ గారి సంపాదకత్వములో వెలువడుతున్న ఇంగ్లీషు మాసపత్రిక కాస్మిక్ విజన్‌కు తెలుగు అనువాదంగా వెలువడుతున్న మాసపత్రిక.

సంవత్సర చందా : రు. 84/-

మనియార్డరు ద్వారా :

శ్రీ ఎ.వి. శివరామకృష్ణారావు,

40-5-8, టిక్కిలి రోడ్, లబ్బీపేట, విజయవాడ - 5200 010

ఫోన్ నెం : 473871





నెలనెలా స్వర్ణయుగంతో ప్రతినెలా ఒక ప్రత్యేక వ్యాసం మరియు ప్రింటింగ్ ఖరీదుకే అందించే ప్రత్యేక పుస్తకాలు

ఋషి సాంప్రదాయ అభిమానులకు, ఆధ్యాత్మిక సాధకులకు, భవ్యసమాజాన్ని కోరుకుంటున్న వారికి పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య మరియు మాష్టారు డా॥ ఎం. శ్రీరామకృష్ణ గారి సందేశాలతో అందిస్తున్న అమూల్య జ్ఞాన సంపద.

త్రిముఖీ గాయత్రీ ధ్యాన విధానము



జూన్ 9

నేటి సామాజిక సమస్యలు - నివారణ



జులై 97

విశ్వ కుండలిని మంథన




ఆగస్టు 97

సూర్య కిరణ విజ్ఞానాన్ని అందించే గాయత్రీ మంత్రము




విశ్వ పరిపాలనా పూటమి బాహ్య అభివ్యక్తీకరణ



ప్రత్యేక పుస్తకాలు

ప్రకృతి ఎల్లప్పుడు కరెక్టే [Nature is always Right]




సెప్టెంబరు

సృష్టిపై స్వర్గావతరణ జరిపెసున్న మహాపురుషులు



అక్టోబరు

నా లక్ష్యము నా సందేశము



నవంబరు

యజ్ఞ విద్య మేధా యజ్ఞములు



డిసెంబరు

శ్రీకృష్ణ నిర్యాణానంతర రహస్య సంఘటనలు



జనవరి

సంపూర్ణ సమర్పణే నిజమైన కుండలినీ జాగరణ



ఫిబ్రవరి

ఋషి ప్రణాళిక అవతరణ కూటమి



మార్చి

మంత్ర విజ్ఞానము రామ్ మంత్ర సాధన



ఏప్రిల్

### పాత సంచికలు :

సెప్టెంబరు 97 నుండి జనవరి 98 వరకు రూ. 50 మొదటి వచ్చిన ఆర్డర్స్‌కి 1997 జూన్, జులై, ఆగస్టు సంచికలు కానుకగా పంపించబడును.

### స్వర్ణయుగము చందా వివరములు :

6 నెలలకు - రూ. 60 (2 ప్రత్యేక పుస్తకాలతో)

సంవత్సరానికి - రూ.120 (4 ప్రత్యేక పుస్తకాలతో)

ఎమ్.ఓ. లేదా డి.డి. ద్వారా ☏ 24650

పి. సీతారాముడు

గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, డా॥ సుభద్రా హాస్పిటల్ కాంప్లెక్స్, నటరాజ్ థియేటర్ వద్ద, భీమవరం - 534 202. ప॥గో॥జిల్లా.